
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

18 నెలల కాపురానికి... రూ.12 కోట్ల భరణం కోరిన భార్య...


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 27 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 175/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## వాతావరణ శాఖ...

# మరోసారి హెచ్చరికలు..!!

### ఏపీకి వచ్చే 3 రోజులు భారీ రెయిన్ అలెర్ట్

బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటింది. దీంతో ఏపీలో కోస్తా జిల్లాలతో పాటు తెలంగాణకు వర్ష సూచన జారీ చేసింది వాతావరణ శాఖ. తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది

## కార్గిల్ విజయ్ దివస్ రోజు సైనికుల ధైర్యాన్ని

# గుర్తు చేసుకుందాం

- గడ్డకట్టే శిఖరాలపై వారి విజయం
- ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుంది
- సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ
- వారసత్వాన్ని గౌరవిస్తున్నాం
- భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని
- కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు
- మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని
- రుచి చూపించి : సీఎం చంద్రబాబు



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు...

# ప్రమాణస్వీకారం

### దర్బార్ హాల్‌లో బాధ్యతల స్వీకరణ

గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే శనివారం ఉదయం 11.30 గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమా ణం చేయించారు. రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

- ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరు..
- విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించారు అశోక్ గజపతి రాజు
- వివాదరహితుడైన రాజకీయవేత్తగా ఆయనకు పేరుంది
- గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు
- మోదీ క్యాబినెట్‌లో విమానయానశాఖ మంత్రిగా విధులు నిర్వహించారు
- మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు
- ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించారు
- అశోక్ గజపతి రాజుకు క్లీన్ ఇమేజ్ ఉంది





..2వ పేజీలో

గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు బాధ్యతలు స్వీకరించారు. గోవా గవర్నర్ బంగ్లా దర్బార్ హాల్‌లో ప్రమాణస్వీకారం చేశారు. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ ఆరాధే శనివారం ఉదయం 11.30 గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమానం చేయించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో పాటు టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గోవా ప్రభుత్వ పెద్దలు, చీఫ్ సెక్రటరీ, డీజీపీ పాల్గొన్నారు. అంతకు ముందు గోవా చేరుకున్న అశోక్ గజపతి రాజుకు ఘనస్వాగతం లభించింది. గోవా చీఫ్ సెక్రటరీ కాండేవేవు,, డిజిపి శ్రీ అలోక్ కుమార్, పలువురు గోవా ప్రజా ప్రతినిధులు అశోక్ గజపతి రాజుకు ఘన స్వాగతం పలికారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించారు అశోక్ గజపతి రాజు. వివాదరహితుడైన రాజకీయవేత్తగా ఆయనకు పేరుంది. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014లో విజయనగరం ఎంపీగా విజయం పొందారు. మోదీ క్యాబినెట్‌లో విమానయానశాఖ మంత్రిగా విధులు నిర్వహించారు. మహారాజా అలక్‌నారాయణ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారు అశోక్ గజపతి రాజు. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గతంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అశోక్ గజపతి రాజు కొనసాగారు. ఎన్టీఆర్, చంద్రబాబు కేబినెట్‌లలో కీలక మంత్రిత్వ శాఖలను నిర్వర్తించారు. అశోక్ గజపతి రాజుకు క్లీన్ ఇమేజ్ ఉంది. అయితే వయోభారంతో 2024 ఎన్నికలకు దూరంగా ఉన్నారు. కూటమి ప్రభుత్వ వచ్చినప్పటి

## ఏపీ డీజీపీ ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టులు..!!

### భారీగా ఆయుధాల స్వాధీనం

- లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారు
- ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం
- ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం
- మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం
- అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాం
- రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్
- వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారు
- మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి
- రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి
- ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా

2 లో

**విజయవాడ:** పలువురు మావోయిస్టులు శనివారం ఉదయం ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వారి వివరాలను డీజీపీ మీడియాకు వివరించారు. లొంగిపోయిన వారిలో రామకృష్ణ, అరుణ ఉన్నారని పేర్కొన్నారు. ఏవోబీ పరిధిలో భారీ డంప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. ఏకే 47, హ్యాండ్ గ్రనేడ్లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్న వాటిలో ఉన్నాయన్నారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు సమాచారం అందుకుని జాయింట్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన దాదాపు 21 మంది ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్





## సీఎం చంద్రబాబు ఆరు రోజుల

# సింగపూర్ టూర్..

### మంత్రి లోకేశ్ సహా...

**ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఆరు రోజుల పర్యటనకు ఆయని ఇవాళ రాత్రి 11 గంటల 15 నిమిషాలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ బయలుదేరనున్నారు. రేపు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు సింగపూర్‌కి చేరుకుంటారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్‌తో పాటు...**

ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సింగపూర్‌లో పర్యటించనున్నారు. ఆరు రోజుల పర్యటనకు ఆయని ఇవాళ రాత్రి 11 గంటల 15 నిమిషాలకు హైదరాబాద్ నుంచి సింగపూర్ బయలుదేరనున్నారు. రేపు ఉదయం 6 గంటల 30 నిమిషాలకు సింగపూర్‌కి చేరుకుంటారు. చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్‌తో పాటు ఉన్నత స్థాయి అధికారుల బృందం సింగపూర్ వెళ్లనుంది. 6 రోజుల పర్యటనలో పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రముఖ సంస్థలతో చంద్రబాబు బృందం భేటీ కాబోతుంది. బ్రాండ్ ఏపీని మరోసారి ప్రపంచవ్యాప్తం చేయడమే ఈ టూర్ లక్ష్యమంటోంది ఏపీ. ఈ పర్యటనలో

..2వ పేజీలో

## అత్యంత విశ్వసనీయ నేతగా..

# మోదీ..!

### మార్నింగ్ కన్సల్ట్‌లో అత్యధిక రేటింగ్

#### మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది

- భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా అగ్రస్థానంలో ప్రధాని మోదీ
- ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు
- 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు..
- అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.
- ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు
- 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది
- 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు

ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని నరేంద్ర మోదీ నిలిచారు. మార్నింగ్ కన్సల్ట్ సంస్థ నిర్వహించిన గ్లోబల్ లీడర్ సర్వేలో ఇది వెల్లడైంది. ఈవిషయాన్ని తెలుపుతూ భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నాయకుడిగా ప్రధాని మోదీ అగ్రస్థానంలో నిలిచారని మాలవీయ పేర్కొన్నారు. భారత్ సురక్షితమైన చేతుల్లోనే ఉందన్నారు. ఈ ఏడాది జులై 4-10 మధ్య మార్నింగ్ కన్సల్ట్ ఈ సర్వే నిర్వహించింది. అందులో ప్రపంచంలో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా 75శాతం మద్దతుతో మోదీ మొదటిస్థానంలో నిలిచారు. 57శాతంతో దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్ రెండో స్థానంలో ఉన్నారు. అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి, కెనడా ప్రధాని మార్క్‌కార్నీ తదితరులు ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44శాతంతో ఎనిమిదో స్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ కలిగిన నేతగా మోదీ పలుమార్లు తొలిస్థానంలో నిలిచారు. 2021 సెప్టెంబరులో మార్నింగ్ కన్సల్ట్ నిర్వహించిన సర్వేలో ప్రధానికి 70శాతం మద్దతు లభించింది. 2022 ప్రారంభంలో 71 శాతంతో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత ఏప్రిల్, సెప్టెంబర్, డిసెంబర్‌లలో నిర్వహించిన సర్వేల్లో 76శాతం మద్దతు దొరికింది. 2024 ఫిబ్రవరిలో 78శాతంతో మరోసారి అగ్రస్థానానికి చేరుకొన్నారు.



# సీఎం చంద్రబాబు ఆరు రోజుల సింగపూర్ టూర్..


**(మొదటిపేజి తరువాయి)** ప్రవాసాంధ్రులతోనూ సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని సింగపూర్ ప్రభుత్వాన్ని ఆహ్వానించబోతున్నారు. జులై 27న 'వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్' డిజిటల్ క్యాంపస్ వద్ద ప్రవాసాంధ్రులతో చంద్రబాబు బృందం సమావేశం అవుతుంది. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగే ఈ సభలో విదేశీ పెట్టుబడులు, అమరావతి నిర్మాణం గురించి ప్రవాసీయుల ముందు చంద్రబాబు తన ప్రణాళికను ఉంచనున్నారు. అమరావతి మాస్టర్ డెవలపర్‌గా సింగపూర్ ప్రభుత్వం తిరిగి కొనసాగుతుందని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. సింగపూర్ లో నివసిస్తున్న ప్రవాసాంధ్రులందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశం కావాలని ఉవ్విళ్ళూరుతుండడంతో నిర్వాహకులకు కష్టతరంగా మారింది. 5 వేల మంది హాజరవుతారని అంచనా వేస్తుండగా, నమోదు మ్మొదలైన



రెండు రోజుల్లోపే ఆ సంఖ్య దాటుతుండగా ఈ ప్రక్రియ ఆపివేసినట్లుగా నిర్వాహకుల్లో ఒకరైన మద్దుకూరి సర్వేశ్వర రావు తెలిపారు. ప్రవాసీయుల సభ నిర్వహణకు వేమూరి రవికుమార్ నేతృత్వంలో టీడీపీ ప్రవాసీ వ్యవహారాల నాయకుడు రావి రాధకృష్ణ కసరత్తు చేస్తున్నారు. తిరిగి ఏపీకి చేరుకోనున్న సీఎం ఆగస్ట్ ఒకటిన జమ్మలమడుగులో పెన్షన్ పంపిణీ చేయనున్నారు. సింగపూర్ పర్యటన వివరాలను ఆగస్ట్ 6న జరిగే కేబినెట్ భేటీలో వివరిస్తారు సీఎం చంద్రబాబు. సింగపూర్ ప్రభుత్వ ఉద్దేశాన్ని కేబినెట్‌లో చర్చించిన అనంతరం తదుపరి ప్రణాళికపై నిర్ణయం తీసుకుంటారు. మరోవైపు సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనపై వైసీపీ విమర్శలు గుప్పిస్తోంది. చంద్రబాబు సింగపూర్‌ను మర్చిపోలేక పోతున్నారని మాజీ మంత్రి శైలజానాథ్ విమర్శించారు. చంద్రబాబుతో అసెండాస్‌కు ఉన్న సంబంధం ఏంటో బయటపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారం

**(మొదటిపేజి తరువాయి)** నుంచి.. ఆయనకు సరితూగే పదవి తప్పక వస్తుందనే ప్రచారం





జరిగింది. ఎట్టకేలకు గోవా గవర్నర్‌గా ఈ రోజు ప్రమాణ స్వీకారం చేయడంతో అశోక్ గజపతి రాజుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## ఏపీ డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు..

(మొదటిపేజి తరువాయి)

వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టు సభ్యులుగా పనిచేస్తున్నారని చెప్పారు. మావోయిస్టులంతా జనజీవన స్రవంతిలోకి వచ్చి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

## కార్గిల్ విజయ్ దివస్ రోజు సైనికుల ధైర్యాన్ని గుర్తు చేసుకుందాం

**గడ్డకట్టే శిఖరాలపై వారి విజయం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుంది**

**సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ వారసత్వాన్ని గౌరవిస్తున్నాం**

**భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపింది : సీఎం చంద్రబాబు**

**అమరావతి :** కార్గిల్ విజయ్ దివస్ రోజు మన సైనికుల ధైర్యాన్ని గుర్తుచేసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గడ్డకట్టే శిఖరాలపై వారి విజయం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందన్నారు. సైనికుల ధైర్యానికి వందనం చేస్తూ వారసత్వాన్ని గౌరవిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపింది. 'ఆపరేషన్ విజయ్' పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రుసేనలను తరిమికొట్టింది. ఇది జరిగి నేటికి సరిగ్గా 26 ఏళ్లు పూర్తయ్యింది.



# ఘోర రోడ్డు ప్రమాదం..

**కాపాడాలంటూ యువతి ఆర్తనాదాలు..**

**కన్నీరు పెట్టించిన ఘటన!**

**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళుతున్న తండ్రీకూతుళ్లను ఓ ట్యాంకర్ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో తండ్రి స్పాట్‌లో చనిపోగా.. కూతురు మాత్రం ట్యాంకర్ టైర్ కిందపడి నలిగి పోయింది. స్థానికులు అంబులెన్స్‌ను పలిపించేలోపే ఆమె ప్రాణాలు కోల్పోయింది.**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూటీపై వెళుతున్న తండ్రీకూతుళ్లను ఓ ట్యాంకర్ ఢీకొట్టింది. ప్రమాదంలో తండ్రి స్పాట్‌లో చనిపోగా.. కూతురు



మాత్రం ట్యాంకర్ టైర్ కిందపడి నలిగి పోయింది. తీవ్రగాయాలైన యువతి తనను కాపాడాలని స్థానికులను వేడుకుంది. కానీ ఎలాంటి ప్రయోజనం లేకపో యింది. స్థానికులు కాపాడే లోపే ఆమె విలవిలలాడుతూ ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన స్థానికులను కంటతడి పెట్టిండమే కాకుండా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షాద్ నగర్‌లో నివాసం ఉంటున్న మచ్చేందర్ అనే వ్యక్తి తన కూమార్తెను కాలేజీ బస్సు ఎక్కించేందుకు స్కూటీపై తీసుకెళ్తున్నాడు. షాద్ నగర్ చౌరస్తా వద్దకు రాగానే అటుగా వేగంగా వచ్చిన ఓ ట్యాంకర్ తండ్రీకూతుళ్లు వెళ్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తండ్రి మచ్చేందర్ స్పాట్‌లోనే చనిపోయాడు. కుమార్తె మాత్రం ట్యాంకర్ టైర్ల కిందపడి తీవ్రంగా గాయపడింది. కొన ఊపిరితో ఉన్న యువతి తనను కాపాడాలని స్థానికులను వేడుకుంది. తనను కాపాడాలంటూ యువతి చేసిన ఆర్తనాదాలు స్థానికులను కంటతడి పెట్టించాయి. అంతటి పరిస్థితుల్లో కూడా యువతి తన ఫోన్‌ను పక్కనే ఉన్న వారికి ఇచ్చి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వాలని కోరింది. ఇలా సదురు వ్యక్తి యువతి ఫోన్ తీసుకోగానే ఆమె ఫోన్‌కు తన స్నేహితురాలి నుంచి ఒక కాల్ వచ్చింది. ఆ కాల్ లిఫ్ట్ చేసిన వ్యక్తి ప్రమాదం గురించి ఆమె తెలియజేసి బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఆ వెంటనే అంబులెన్స్ ఫోన్ చేశాడు. కానీ తీవ్ర రక్తస్రావం కావడంతో అంబులెన్స్ వచ్చేలోపే యువతి ప్రాణాలు కోల్పోయింది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 18 నెలల కాపురానికి...
# రూ.12 కోట్ల భరణం కోరిన భార్య...
### మహిళకు షాకిచ్చిన సుప్రీంకోర్టు

**ఆధునిక సమాజంలో భార్యభర్తల సంబంధం ఎప్పుడు నిలబడుతుందో.. ఎప్పుడు విడిపోతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఏడు జన్మల వరకు ఒకరికి ఒకరం అంటూ ఏడడుగులు వేసే బంధం ఏడు రోజుల్లోనే తుంచేసుకుంటున్నారు. కోర్టు మెట్లు ఎక్కుతూ భరణం కోసం బాహాబాహికి దిగుతున్నారు. ఇటీవల సుప్రీంకోర్టుకు చేరిన...**



ఆధునిక సమాజంలో భార్య భర్తల సంబంధం ఎప్పుడు నిలబడుతుందో.. ఎప్పుడు విడిపోతుందో తెలియని పరిస్థి తులు నెలకొన్నాయి. ఏడు జన్మల వరకు ఒకరికి ఒకరం అంటూ ఏడడుగులు వేసే బంధం ఏడు రోజుల్లోనే తుంచేసుకుంటున్నారు. కోర్టు మెట్లు ఎక్కుతూ భరణం కోసం బాహాబాహికి దిగుతున్నారు. ఇటీవల సుప్రీంకోర్టుకు చేరిన ఇలాంటి కేసు ఒకటి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. భర్తతో చేసిన 18 నెలల కాపురానికి రూ. 12 కోట్ల భరణం కోరింది ఓ భార్య. అంతే కాదు భరణంతో పాటు బీఎండబ్ల్యూ కారు, ఖరీదైన ప్లాట్‌ను అదనంగా ఇవ్వాలని ఆమె కోర్టును మొరపెట్టుకుంది. అయితే ఈ కేసులో సుప్రీంకోర్టు ఇటీవల ఓ చరిత్రాత్మక తీర్పు ఇస్తూ.. సమాజానికి, విడాకుల తర్వాత భరణాన్ని కోరే ఉద్యోగినులకు ఓ గొప్ప సందేశాన్నిఇచ్చింది. ఆర్థికంగా స్వతంత్రంగా జీవించే సామర్థ్యం ఉన్న మహిళలు, అధిక మొత్తంలో భర్త నుంచి భరణం కోరడం కన్నా, సొంతంగా సంపాదించుకోవాలని కోర్టు కుండబద్దలు కొట్టినట్లు తీర్పు చెప్పింది. ఒక హైప్రొఫైల్ భరణం కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎంబీఏ చదివిన ఓ యువతి ఐటీ ఉద్యోగం కూడా చేస్తోంది. ఒక యువకుడిని పెళ్లి చేసుకుంది. కేవలం 18 నెలల్లోనే వారి వివాహ బంధం తెగిపోయింది. మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకోవాలని నిర్ణయానికొచ్చారు. దీంతో, తన భర్త నుంచి ముంబైలో ఖరీదైన అపార్ట్మెంట్, రూ. 12 కోట్లు భరణం, విలాసవంతమైన బీఎండబ్ల్యూ కారును ఆమె భరణంగా కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఆమె చేసిన ఈ డిమాండ్లతో సుప్రీంకోర్టు న్యాయమూర్తులే ఆశ్చర్యపోయారు. ఈ కేసును భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, న్యాయమూర్తులు జస్టిస్ కె.వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన బెంచ్ విచారించింది. విచారణ సమయంలో, ప్రధాన న్యాయమూర్తి ఆ మహిళ విద్యార్హతలు, వృత్తి అనుభవాన్ని ప్రస్తావిస్తూ ప్రశ్నలు వేశారు. "మీరు ఐటీ రంగంలో ఉన్నారు. ఎంబీఏ చేశారు. బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో మీకు డిమాండ్ ఉంటుంది.. మీరు ఎందుకు పని చేయకూడదు?" అంటూ సూటిగా ప్రశ్నించారు. "కేవలం 18 నెలలపాటే వివాహ బంధాన్ని కొనసాగించారు. మీరు ఇంత భరణం కోరుతున్నారా?" అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్థిక స్వాతంత్ర్యంతో జీవించగలిగే సామర్థ్యం ఉన్నప్పటికీ, ఈ స్థాయిలో ఆశించడం న్యాయసమ్మతమా అనే ప్రశ్నను కూడా లేవనెత్తారు. దీనికి ఆమె తన భర్త ధనవంతుడని, మానసిక ఆరోగ్య సమస్యల (శిజోఫ్రేనియా వంటివి) ఆధారంగా వివాహ రద్దు కోసం దరఖాస్తు చేశారని సమాధానమిచ్చారు. దీంతె కోర్టు చివరకు రెండు ఆప్షన్లను ఇచ్చింది. ఎటువంటి చట్టపరమైన చిక్కులు లేని అపార్ట్మెంట్‌ను భరణంగా తీసుకోండి లేదా రూ. 4 కోట్లు ఒకేసారి పరిష్కారంగా తీసుకోండి అని అన్నారు. "మీరు చదువుకున్నవారు. మీకు మీరు సంపాదించుకోండి దయచేసి దీనితో (లభించిన ఆస్తి/డబ్బుతో) గౌరవంగా జీవించండి. ఎవరిపైనా ఆధారపడకండి" అని CJI గవాయి ఆమెకు స్పష్టంగా చెప్పారు. వారు నాపై అభియోగాలు మోపారు.. FIR కూడా నమోదు చేశారు. అలాంటప్పుడు ఏ ఉద్యోగం వస్తుంది? అని మహిళ వాపోయింది. దానికి సీజేఐ సమాధానం ఇస్తూ మేం దానిని కూడా రద్దు చేస్తాం. కానీ జీవితాన్ని మీరు కూడా నిలబెట్టుకోవాలని చెప్పారు. ఇలా చాలా ఆసక్తికరంగా సాగింది సుప్రీంకోర్టులో విచారణ. పిటిషనర్ అయిన మహిళ డిమాండ్లను విని అవాక్కయిన చీఫ్ జస్టిస్.. చివరికి ఆమె కోరికలకు కళ్లెం వేస్తూ..భర్త ఇచ్చే భరణంతోపాటు తన పోషణకు తాను కూడా పనిచేయాలని ఆ మహిళను ఆదేశించారు.

## ఎంబీబీఎస్, బీడీఎస్ యాజమాన్య కోటా సీట్లకు దరఖాస్తులు..

**ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సెల్ఫ్ ఫైనాన్సింగ్, యాజమాన్య బి1, బి2, ఎన్నారై కోటా సీటల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు..**

**అమరావతి :** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు సెల్ఫ్ ఫైనాన్సింగ్, యాజమాన్య బి1, బి2,




ఎన్నారై కోటా సీటల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ జులై 25వ తేదీన విడుదల చేశారు. నీట్ యూజీ ప్రవేశలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు జులై 28వ తేదీ ఉదయం 9 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని అందులో వెల్లడించారు. ఆగస్టు రెండో తేదీ రాత్రి 9 గంటల్లోపు దరఖాస్తులను పూరించి, సంబంధిత సర్టిఫికెట్లను వర్సిటీలో సమర్పించాలని పేర్కొన్నారు. కాగా ఇప్పటికే కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. దరఖాస్తులను జులై 23 నుంచి స్వీకరిస్తుంది. జులై 29న రాత్రి 9 గంటల వరకు అధికారిక వెబ్‌సైట్ నుంచి దరఖాస్తులు డౌన్‌లోడ్ చేసుకొని పూరించి పంపాలని సూచించింది. జులై 30వ తేదీ ఉదయం 7 నుంచి జులై 31న రాత్రి 9 గంటల వరకు రూ. 20 వేలు ఆలస్య రుసుముతో దరఖాస్తులు స్వీకరించనున్నారు. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు వరుసగా నాలుగేళ్లు స్థానికంగా చదివిన వారు మాత్రమే లోకల్ క్యాటగిరీ కిందకు వస్తారని, ఆ అభ్యర్థులకు మాత్రమే లోకల్ కోటా కింద సీట్లు కేటాయిస్తామని ఇప్పటికే వర్సిటీ స్పష్టం చేసింది.


**జులై 31న తెలంగాణ ఎస్సీ గురుకులాల్లో స్పాట్ అడ్మిషన్లు..** తెలంగాణ ఎస్సీ గురుకులాల్లో మిగిలిపోయిన సీట్లకు జులై 31వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి అలగు వర్షిణి ఓ ప్రటనలో తెలిపారు. ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 19,680 సీట్లకు గానూ ఇప్పటి వరకూ 17,100 సీట్లు భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. సీవోఈ సీట్లల్లో మొత్తం 1,560 సీట్లు ఉండగా.. వీటిల్లో 1,420 సీట్లు భర్తీ చేశామని ఆమె తెలిపారు.

# వాతావరణ శాఖ మరోసారి హెచ్చరికలు..

## ఏపీకి వచ్చే 3 రోజులు భారీ రెయిన్ అలెర్ట్

**బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటింది. దీంతో ఏపీలో కోస్తా జిల్లాలతో పాటు తెలంగాణకు వర్ష సూచన జారీ చేసింది వాతావరణ శాఖ. తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది**

నిన్నటి వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 28 కి.మీ వేగంతో పశ్చిమ దిశగా కదిలి, జూలై 26న ఉదయం 8.30 గంటలకు ఉత్తర ఛత్తీస్‌గఢ్ దాని పరిసర ప్రాంతాలపై, దాదాపుగా 23.3ళీఉత్తర అక్షాంశం, 84.0ళీతూర్పు రేఖాంశం ల దగ్గర కేంద్రీకృతమై ఉంది. డాల్టన్‌గంజ్ (జార?ండ్)కి దక్షిణంగా 80 కి.మీ., అంబికాపూర్ (ఛత్తీస్‌గఢ్)కి తూర్పున 80 కి.మీ.. పెంద్రా రోడ్ (ఛత్తీస్‌గఢ్)కి తూర్పు ఈశాన్యంగా 220 కి.మీ. ఉమారియా (మధ్యప్రదేశ్)కి తూర్పున 320 కి.మీ. దూరంలో ఉంది. ఇది ఉత్తర ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా దాదాపు పశ్చిమ దిశగా కదులుతూ, జూలై 27, 2025 నాటికి క్రమంగా బలహీనపడి బాగా గుర్తించబడిన అల్పపీడన ప్రాంతంగా మారే అవకాశం ఉంది. ఈశాన్య అరేబియా సముద్రం నుండి ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా జార?ండ్ దాని పరిసర ప్రాంతాల మీద గల వాయుగుండం కేంద్రం వరకు సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉన్న నిన్నటి ద్రోణి ఈరోజు తక్కువగా గుర్తించబడినది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో నైరుతి, పశ్చిమ



గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు..

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- ఈరోజు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:- ఈరోజు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**రాయలసీమ :- ఈరోజు :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**రేపు, ఎల్లుండి:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

### సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

## ఏపీ స్పోర్ట్స్ అథారటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**పోలవరం జూలై 26 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని చేగొండపల్లి పంచాయతీలో చేగొండపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు



నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నాయకులు కార్యకర్తలతో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించడం జరిగింది. తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000, దీపం పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఏడాది మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జి శివకృష్ణ, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ముచ్చి క నాగేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు ముచ్చిక.యోగేశ్వర్ దొర, కోవాసు శ్రీనివాసులు, ముచ్చిక బాలమురళి కృష్ణ, దేవరాజు, ధరణి కుమార్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ రాష్ట్ర ఓబిసి చైర్మన్ దృష్టికి

## పార్వతీపురం సమస్యలు

**తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు**

**చెత్త డంపింగ్ యార్డ్ సమస్య వేధిస్తోంది**

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్ :** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి చైర్మన్ సొంఠి నాగరాజు దృష్టికి పార్వతీపురం జిల్లాను వేధిస్తున్న సమస్యలను



తీసుకువెళ్లినట్లు జిల్లా కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ వంగల దాలి నాయుడు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ పార్టీ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు ఆదేశాల మేరకు ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఐక్య భారతం - సామాజిక న్యాయం జనగణన హక్కు కోసం జరిగిన భాగీదరి న్యాయ సమ్మేళనం కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓ బి సి విభాగం చైర్మన్ దృష్టికి పార్వతీపురాన్ని వేధిస్తున్న సమస్యలు తీసుకువెళ్లినట్లు తెలిపారు. గత 50 ఏళ్లుగా జంఝావతి ప్రాజెక్టు సమస్య రైతులను వేధిస్తోందన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జంఝావతికి రబ్బరు డ్యాం, లిఫ్ట్ ద్వారా ఊపిరి పోశారన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వాలు జంఝావతి ఊసే ఎత్తలేదు అన్నారు. జిల్లాలో పలు సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక ప్రజలు వలస బాట పడుతున్నారన్నారు. పార్వతీపురం పట్టణంతో పాటు జిల్లాలోని చెరువులన్నీ దాదాపు కబ్జాకు గురవుతున్నాయి అన్నారు. జిల్లాను ఏనుగులు వేధిస్తున్నాయన్నారు. ఇప్పటివరకు ఏనుగుల భారినపడి 12 మంది చనిపోగా సుమారు 6 కోట్ల రూపాయల విలువచేసే ఆస్తులు ధ్వంసం అయ్యాయన్నారు. పార్వతీపురం ఐటిడిఏ నిర్వీర్యం అయ్యిందన్నారు. సుమారు ఐదేళ్లుగా ఐటీడీఏ పాలకవర్గ సమావేశాలు నిర్వహించడం లేదన్నారు. గిరిజన సంక్షేమానికి వినియోగించాల్సిన నిధులు పక్కదారి పడుతున్నాయి అన్నారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందని ద్రాక్ష లాగే ఉందన్నారు. జిల్లాలో చేపట్టిన నియామకాలన్నీ దాదాపు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి అన్నారు. రహదారి సదుపాయము లేక ఇప్పటికీ డోలీలు మోత తప్పడం లేదన్నారు. కొత్త జిల్లా ఏర్పాటు చేసి కార్యాలయాలకు తగువస్తులు కల్పించలేదన్నారు.పరిపాలన విభజించబడలేదన్నారు. ఆయా సమస్యలపై స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు.

## మిగులు సీట్లు భర్తీకి కౌన్సిలింగ్

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాల్లో ఖాళీ సీట్లుకు జోగంపేట నందు జులై 29 వ తేదీన మంగళవారం కౌన్సిలింగ్ జరుపబడును.



పార్వతీపురం మన్యం జిల్లా లో గల జోగంపేట, సాలూరు, కొమరాడ,గరుగుబిల్లి,బామిని నందు ఉన్న బాలురు/బాలికలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నందు ఎస్సీ, ఎస్టీ 5వ తరగతి,6వ తరగతి, 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు ప్రవేశము కొరకు పలు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారిని ఎస్ రూపవతి తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసి సీట్లు పొందనివారు ప్రవేశ పరీక్ష రాయని వారికి అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష రాయని విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు.ఈ నెల 29 వ తేదీన మంగళవారం కౌన్సిలింగ్ జరుప బడును అని డా.బి.ఆర్ అంబేడ్కర్ గురుకుల ప్రిన్సిపాల్ రాజారావు తెలియజేశారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు వినియోగించుకోవాలని అన్నారు.

### అడవిని తలపిస్తున్న తల్లంపాడు గ్రామంలోని

## కరెంట్ స్థంబాలు

**అధికారులు దయచేసి దీని మీద దృష్టి పెట్టండి మహాప్రభో**

**దొరవారిసత్రం జులై26సూర్య న్యూస్:** తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం తల్లంపాడు గ్రామంలోనిలో వేప చెట్లు మధ్యలో ఉన్నది అది స్తంభమా తాడిచెట్టు ఈ



విధంగా అల్లుకున్న యాప చెట్టును కేబుల్ రన్ అవుతుంది దీనిని జేఎల్ఎం ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు దీనివల్ల ప్రజలకు ఎంతో ప్రమాదకరంగా ఉందని తెలిసికూడా ప్రజలతో చలగాటం ఆడుతున్న విద్యుత్ యంత్రాంగం దీనిని ఎన్నో రోజులుగా చెబుతున్నా పట్టించుకోని విద్యుత్ అధికారులు వీరు పని చేసే తీరుపై దీనికి సంబంధించిన అధికారులను పరిశో ధన చేయవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

### గండి క్షేత్రంలో ప్రారంభం అయిన...

# శ్రావణ మాస ఉత్సవాలు

**మొదటి శనివారం కావడంతో తరలివచ్చిన వేలాదిమంది భక్తులు**

**భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాం - గండి చైర్మన్ కావలి కృష్ణ తేజ - ఆలయ సహాయ కమీషనర్ వెంకటసుబ్బయ్య**

**వేంపల్లె జూలై 26 సూర్య న్యూస్:** రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో శనివారం నుంచి శ్రావణమాస ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. జులై 25 నుంచి ఆగస్టు 23 వరకు శ్రావణ మాస ఉత్సవాలు గండి క్షేత్రంలో ఘనంగా నిర్వహిస్తారు. ఇక్కడ సాక్షాత్తు శ్రీ రామచంద్రుడే ఆంజనేయ స్వామి ని చిత్రీకరించారు.దీంతో గండిక్షేత్రం ఆనాటి నుంచి నేటి వరకు భక్తులకు కొంగు బంగారం లా విరాజిల్లుతోంది. తమిళనాడు నుంచి తెప్పించిన ప్రత్యేక పూలతో శనివారం ఆంజనేయ స్వామి ని అలంకరించారు. శ్రావణమాసం మొదటి శనివారం కావడంతో ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో గండి క్షేత్రంకు చేరుకుని పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్నారు. ఇక్కడ ప్రవహిస్తున్న పాపాగ్ని నదిలో స్నానాలు చేసి ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటే సకల పాపాలు తొలిగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. మొదటి శనివారం కావడంతో వేలాది మంది భక్తులు గండిక్షేత్రం కు చేరుకున్నారని, వారికి ఆంజనేయ స్వామి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు గండి ఆలయ అర్చకులు కేసరిస్వామి , రాజాస్వామి, రఘుస్వామి, గోపాల్ స్వామి, సాయి స్వామి లు తెలిపారు. గండిక్షేత్రం కు వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

**గండి ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ..** ప్రతి



ఏటా శ్రావణమాస ఉత్సవాలు గండి క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ శ్రావణమాసంలో రాష్ట్ర నలుమూ లల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు గండిక్షేత్రం కు చేరుకుని ఆంజనేయ స్వామి ని దర్శించుకుంటారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాం. తాగునీరు, ప్రాథమిక చికిత్స, అన్నదాన కార్యక్రమాలు వంటి అనేక సౌకర్యాలు భక్తులకు కల్పించాం.

**గండి శ్రావణ మాస ఉత్సవ కమిటీ సభ్యులు కల్లూరు వెంకటస్వామి...** శ్రావణమాస ఉత్సవాలకు గండిక్షేత్రంకు చేరుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని



జాగ్రత్తలు తీసుకుంటున్నాం. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు అందిస్తున్నాం. భక్తులకు ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటూ శ్రావణ మాస ఉత్సవాలు విజయవంతం చేసేందుకు కృషి చేస్తాం.

**గండి ఆలయ ప్రదాన అర్చకులు కేసరిస్వామి...** రావణ



సంహారం అనంతరం వాయు దేవుని కోరిక మేరకు గండిక్షేత్రంలో సీతా, రాములు విడిది చేశారు. ఆ విడిది సమయంలో రావణ సంహార యుద్ధ సమయంలో ఆంజనేయుడు తనకు చేసిన సహాయాన్ని గుర్తుకు తెచ్చుకొని ఇక్కడ ఆంజనేయ స్వామి ప్రతిమను చిత్రీకరించారు. అనివార్య కారణాల వల్ల ఆంజనేయుని చిటికెన వేలు అసంపూర్తిగా మిగిలిపోవడంతో తదనంతరం శిల్పులు ప్రయత్నించగా అక్కడ రక్తం కారడంతో ప్రయత్నం విరమించారు.ఇదే ఇక్కడ ఆంజనేయ స్వామి సజీవంగా ఉన్నారని అనేందుకు సాక్షం. శ్రీరామ చంద్రుడు చిత్రీకరించిన ఆంజనేయ స్వామి ప్రతిమ ఇక్కడ తప్ప దేశంలో మరెక్కడా లేదు.

### నాటు సారా స్తావరాలపై...

## విస్తృత దాడులు

**హొళగుంద జూలై 26 సూర్య న్యూస్:** మండలంలోని నెరణికి,తాండా, తదితర గ్రామాలలో శనివారం ఉదయం స్థానిక ఎస్ఐ దిలీప్ కుమార్,పోలీసులు, ఆలూరు ఎక్సైజ్







ఇన్స్పెక్టర్ తదితర సిబ్బంది కలిసి నాటు సారా స్తావరాలపై విస్తృత దాడులు నిర్వహించారు.ఈ దాడుల లో నెరణికి, తాండా, తదితర గ్రామాల లోని కొండ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సుమారు 150 లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేసినట్లు వారు తెలిపారు,అలాగే నాటు సారా స్తావరాలపై కూడా దాడులు జరిపామన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ నాటుసారా తయారు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే ఎవరైనా అక్రమంగా నాటుసారా,బెల్లం ఊట తయారు చేసినట్లు తెలిస్తే అట్టి వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవం

**హిందూపురం జూలై 26సూర్య న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హిందూపురం సప్తగిరి డిగ్రీ కళాశాల నందు సమావేశం ఏర్పాటు చేసి 21 మందితో నూతన కమిటీని





ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కళాశాల అధ్యక్ష కార్యదర్శులుగా హేమంత్, గౌరీ శంకర్, లను ఉపాధ్యక్షులుగా అభిలాష, మనోజ్, పవన్, అబ్దుల్, సహాయ కార్యదర్శిగా విజయ్, కార్తీక్, ప్రశాంత్, తేజ, తౌసిఫ్, హర్షద్, వంశీ, లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారినికై రాబోయే రోజుల్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి, పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

**ప్లాస్టిక్ నిషేధం పై స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఈ ఓ సుబ్రహ్మణ్యం**

**గోరంట్ల జూలై 26 సూర్య న్యూస్:** ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ శనివారం గోరంట్ల పట్టణ కేంద్రంలో పంచాయతీ ఈవో సుబ్రహ్మణ్యం సింగల్ యూస్ ప్లాస్టిక్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అన్ని డైరీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆయన, డైరీ నిర్వహణదారులకు మరియు పాల వినియోగదారులతో మాట్లాడుతూ ఈరోజుల్లో ప్లాస్టిక్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగంగా




మారిపోయిందని ఇది చాలా ప్రమాదకరమని ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు అలాగే పర్యావరణానికి తీరని నష్టం జరుగుతోంది. ముఖ్యంగా డైరీలలో వినియోగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లు ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి అని ఇవి పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావితం చేస్తున్నాయి అని కావున ప్రతి ఒక్కరు ఈ విషయంలో అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అలాగే డైరీ యజమానులకు సూచిస్తూ మీ డైరీలో ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలని స్థానికంగా పాత్రల ద్వారా పాల పంపిణీ చేపట్టడం ఆరోగ్యకరమని పర్యావరణ పరిరక్షణలో మీరు భాగస్వాములు కావాలని ఇది మీ డైరీ అభివృద్ధికి కూడా ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు. అలాగే ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పలువురు వినియోగదారులు కూడా పాల్గొని ప్లాస్టిక్ ముప్పు గురించి తెలుసుకున్నారు. డైరీ యజమానులుఈచర్యలనుస్వాగతించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**నియోజకవర్గంలో 87.97% అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు**

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సీఎం చంద్రబాబును కలిసి





పార్వతీపురం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పథకాలను, సమస్యలను వివరించి నిధులు విడుదల చేయాలని కోరారు.అలాగే ఇటీవల నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం చేసినట్లు చంద్రబాబుకు వివరించారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.కాగా పార్వతీపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రాజెక్టులకు నిధులు మంజూరుకు చంద్రబాబు హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.పార్వతీపురం నియోజకవర్గంలో 87.97% అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యేగా మంచి ర్యాంకు సాధించినందుకు చంద్రబాబు ఎమ్మెల్యే విజయ్ చంద్రను అభినందించారు.మరింత వేగంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు.

# సున్నంపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం**

**రాజమహేంద్రవరం/మారేడుమిల్లి జూలై 26 సూర్య న్యూస్:** రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం శనివారం సున్నంపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది హాజరు పత్రాలను పరిశీలించి, బంగారు కుటుంబాలు (పి4) సర్వే రికార్డులను పరిశీలించారు. ఆది కర్మయోగుల వివరాల నమోదు పద్ధతులపై సిబ్బందికి పలు సూచనలు చేసిన ఆయన, గ్రామాల్లో మలేరియా నివారణకు శానిటేషన్ పనులను బలోపేతం చేయాలన్నారు. ముఖ్యంగా మురుగు కాలువల్లోని



పూడిక తొలగించి, ఫాగ్గింగ్ పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలి అని సూచించారు.ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలనీ ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. సర్వేలో లోపాలిని గుర్తించేందుకు తనిఖీ చేపట్టినప్పటికీ, సున్నంపాడు సిబ్బంది విధులు సమర్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భం గా పంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి సత్యనారాయణను ప్రత్యేకంగా అభినందించారు. ప్రాజెక్ట్ అధికారితో పాటు తనిఖీలో వెల్ఫేర్ అసిస్టెంట్ రెడ్డి శ్రీలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలకు కనీస సౌకర్యాలు కల్పించండి

**పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు**

**జగ్గంపేట జూలై 26సూర్య న్యూస్:** ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు గత ప్రభుత్వం జగ్గంపేటలో జగనన్న కాలనీలో 2900 మందికి ఇంటి స్థలాలు ఇచ్చారని, సుమారు 1000 మంది గృహాలు నిర్మించుకున్నారని సుమారు 500 గృహాలు నిర్మాణంలో ఉన్నాయని జగనన్న కాలనీలో గోతులు, బురద రోడ్లలో ప్రయాణించలేక, త్రాగడానికి నీళ్లు లేక కనీస వసతులు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని జగనన్న కాలనీ ప్రజలు తమ సమస్యలు పాటంశెట్టి సూర్యచంద్రకు తెలిపారు. ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్య చంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీలో స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మాణానికి ప్రభుత్వం సహకరించిందని రహదారి నిర్మాణం, త్రాగునీటి సదుపాయం చేయకపోవడం వల్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాకు సిమెంట్ రోడ్లు వస్తాయని ఎదురుచూసిన ప్రజలకు నిరాశే ఎదురైందని ఇప్పటికైనా పాలకులు అధికారులు స్పందించి సిమెంట్ రోడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారని సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సమయం పట్టేలా ఉంటే ప్రజలు రాకపోకలకు వీలుగా ఉండే విధంగా కనీసం రోడ్లమీద క్వారీ డస్ట్ అయినా వేయించాలని, త్రాగునీటి లో ఏమీ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులు, పాలకులు వచ్చి జగనన్న కాలనీలో సమస్యలు పరిశీలించి తక్షణం సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.








# తప్పుడు పత్రాలు సృష్టించుకుని 42 ప్లాట్లు దోచుకోవాలనుకుంటే చూస్తూ ఊరుకోం

**42 ప్లాట్స్ యజమానులకు సంఘీభావం తెలిపిన సంఘవిద్రోహ శక్తులు పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోవడం సబబు కాదు**

**ఎంపీ ఎమ్మెల్యే ప్లాట్ల యజమానులకు న్యాయం చేయాలి :మాజీ మంత్రి వెలంపల్లి**

**విజయవాడ జులై 26 సూర్య న్యూస్ :** స్థానిక భవానిపురం జోజి నగర్ కరెంట్ ఆఫీస్ రోడ్లో గల 42 ప్లాట్ల యజమానులు గత 24 రోజుల నుండి చేస్తున్నటువంటి పోరాటానికి శనివారం నాడు మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు విచ్చేసి ప్లాట్లు యజమానులకు సంఘీ భావం తెలిపారు ఈ సందర్భం గా వెలంపల్లి మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి 42 ప్లాట్ల యజమానులకు ప్రభుత్వ పెద్దలు న్యాయం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే ఎంపీ వీరి సమస్యని తమరు దృష్టిలో తీసుకొని సంబంధిత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి వారికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కొందరు సంఘవిద్రోహసక్తులు తప్పుడు పత్రాలు సృష్టించుకుని ఈ 42 ప్లాట్లు దోచేయాలని పన్నాగం పట్టారన్నారు. ఎవరైతే సంఘవిద్రోహు శక్తులు ఉన్నారో వారు ఈ ప్లాట్లు యజమానులను తీవ్రంగా భయాందోళన గురి చేస్తున్నారన్నారు.ప్రజా ప్రతినిధులు వీరికి న్యాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.ప్లాట్ లకు సంబంధించిన యజమానులు ఎప్పుడు పిలిచినా వారి తరపున పోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారికి ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. సంఘవిద్రోహ శక్తులు పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుంటే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు చూస్తూ ఊరుకోవడం సబబు కాదన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ ఈ ప్లాట్లు యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇంచార్జ్ సరగడ శంకర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం రజిని, గోదావరి బాబు,కామరాజ్ హరీష్ దుద్దుకూరి శివ,42 ప్లాట్ల యజమానులు తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో వీల్ చైర్ పంపిణీ

**తాళ్ళపూడి జూలై 26 సూర్య న్యూస్ :** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పుట్టికతోనే పోలియో తో బాధపడుతున్న బల్లిపాడు గ్రామానికి చెందిన 12 సంవత్సరాల కొడమంచిలి కార్తీక్ కి విల్ చైర్ నీ తాళ్లపూడి మంగన్న సర్జికల్ అండ్ మేటర్నిటీ నర్సింగ్ హెూమ్ డాక్టర్ మూర్తి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ మూర్తి ,శ్యామల మేడం దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, అనపర్తి రాజు, ప్రభాస్ లు పాల్గొన్నారు దివ్యాంగులు వారికి కావలసిన కృత్రిమఅవయవాలు కావలసినవారు తమ సంస్థను 9391089381 సంప్రదించినట్లయితే వారికి ఉచితముగా అందజేస్తామని తెలియజేశారు.




# బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ

**మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముందు నిట్టూర్చిన వార్డు ప్రజానీకం**

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు పార్వతీపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో పార్వతీపురం పురపాలక సంఘం బెలగాం ప్రాంతంలో గల 16 %ు% 17 వార్డులలో నేడు స్థానిక కౌన్సిలర్ సంఘంరెడ్డి లక్ష్మీపార్వతి మరియు వార్డు ఇంచార్జి పద్మావతి గోళ్ళు అధ్యక్షతన ఇంటింటికి వంచన కార్యక్రమం ఘనంగా చేపట్టడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే జోగారావు ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుపుకుని వారికి కూటమి ప్రభుత్వం పాలనలో సూపర్ సిక్స్ హామీలు అన్నీ అందాయా లేదా అని అడగగా అందలేదు అని, కూటమి ప్రభుత్వం పాలనలో నిలువునా మోసపోయాం అని వేదుల ప్రజలు ఆయన ముందు నిట్టూర్చడం జరిగినది. అనంతరం 16 వ వార్డులో ప్రజల సమీక్షలో నిర్వహించిన సమావేశంలో జోగారావు మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం ఇంటింటికి వంచన చేసింది అని, మోసపూరిత హామీలతో గెలిచిన అనంతరం హామీల అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూ గత 14 నెలలుగా హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది అన్నారు. ఇప్పటికి అయినా మీ అందరికీ కూటమి ప్రభుత్వం ఇస్తామన్నా హామీలు అమలు జరిగేంత వరకు ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేయాలని మాజీ సీఎం వైయస్ జగన్ పిలుపు ఇవ్వడం జరిగింది అని అందుకు నేడు మేమంతా మీదగ్గరకు వచ్చి మీకు జరిగిన అన్యాయం ప్రభుత్వానికి తెలిసేలా చేసి మీకు తప్పక న్యాయం చేసేంత వరకూ ఈ ప్రభుత్వంతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, ఇండుపూరు గున్నేశ్వరరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు సువ్వాడ లావణ్య, నిమ్మకాయల సుధీర్, వై త్రినాథ, నేతాజీ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సర్వీశెట్టి శ్రీనివాసరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సఫీ, పాత గౌరీ శంకరరావు, నియోజకవర్గ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు గొర్లి మాధవరావు, కోల సుధా, జలాల్, రాష్ట్ర అనుబంధ విభాగాల కార్యదర్శులు కాగాన ప్రకాష్, గండి భాగ్యలక్ష్మి, డి నాగరాజు, అనుబంధ విభాగాల ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, పట్టణ పార్టీ కమిటీ ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాలినడకన వెళ్లే భక్తులకు ఉచితంగ తాగునీరు సరఫరా

**వేంపల్లె జూలై 26 సూర్య న్యూస్ :** కాలి నడకన గండిక్షేత్రం కు చేరుకునే భక్తులకు ఉచితంగా చల్లని తాగునీరు అందించడం నిజంగా మానవతా విలువలను ప్రతిబింబిస్తుందని వేంపల్లె మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగేశ్వర బాబు తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా మొదటి శనివారం గండిక్షేత్రం లోని ఆంజనేయ స్వామి ని దర్శించుకు నేందుకు వందలాది మంది భక్తులు కాలినడకన గండిక్షేత్రం కు వెళుతున్నారు. వీరికి వేంపల్లి బైపాస్ రోడ్డు నందు గల బృందావనం కాలనీ వద్ద మానవత రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ ఆధ్వర్యంలో భక్తులకు చల్లటి తాగునీరు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మానవత ఛైర్మన్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ప్రేరణ గా మారుతాయని అన్నారు. కాలినడకన వెళ్లే భక్తులకు నీరు అందించడం వల్ల అలసిపోయిన వారికి ఎంతో ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రావణ్ కుమార్, సతీష్ , మీగడ రామమునిరెడ్టి, తేజ, చలపతి తదితరులు పాల్గొన్నారు.



# వాహనదారులు నిబంధనలు పాటించాలి:ఎస్ఐ కేశవ్

**నందవరం జులై 26 సూర్య న్యూస్:** వాహనదారులు నిబంధనలు పాటించాలని నందవరం ఎస్ఐ కేశవ్ అన్నారు. శనివారం నందవరం,అలాగే ధర్మాపురం టోల్గేట్ దగ్గర , రహదారి నియమా లు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కేశవ్ మాట్లాడుతూ. నిబంధనలను పాటించకుండా వాహనాలు నడపడం వలన నష్టపోతారని కుటుంబ సభ్యులు ఇబ్బందు ల్లో పడతారని , నంబర్ ప్లేట్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని,వాహన చోదకులు వాహన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలని వారికి తెలియజేశారు. లైసెన్స్ లో లేకుండా వాహనాల నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వారికి హెచ్చరించారు. అలాగే మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతు న్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని ,ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్, కోదండ రామిరెడ్డి, అశోక్ కుమార్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పథకంలో... అవినీతి అడ్డుకోండి

**వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ నీలం భాస్కర్**

**బుక్కరాయసముద్రం జులై 26 సూర్య న్యూస్:** మండలంలో ఉపాధి హామీ పనుల్లో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గళమెత్తారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉపాధి కూలీల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నీలం భాస్కర్ ఎంపీడీవోని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని రాజకీయంగా లేని సామాన్య ప్రజలకు ఉపయుక్తంగా రూపొందించినా అధికారులు టీడీపీ కూటమి నాయకులు పెట్టిన ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు.ఇలాంటి అక్రమాలపై పలు ఆరోపణలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు నోరు మెదపకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలవ్యాప్తంగా జరుగుతున్న అవినీతి చర్యలపై పట్టించుకోకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూలీల నుంచి డబ్బులు వసూలు చేస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న అధికారులపైన ఫీల్డ్ అసిస్టెంట్లు మెట్లు పైన వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అవినీతిని తక్షణమే అరికట్టకపోతే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ధర్నా చేపట్టేందుకు సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు

**పులివెందుల టౌన్ జూలై 26 సూర్య న్యూస్:** పట్టణంలో స్థానిక రోటరీపురం కొత్త కాలనీ సమీపంలో సీసీ రోడ్డులోని యూజీడి నుంచి వస్తున్న మురుగునీటి సమస్యను మున్సిపల్ కమిషనర్ రాముడు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు పరిష్కరించారు. రోటరీపురం ప్రధాన రహదారి మధ్యలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ కుంగిపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లలేక ఈ సమస్య నెలకొన్నదని స్థానిక ప్రజలు తెలిపారు. శనివారం రోడ్డు మధ్యన గల భూగర్భ డ్రైనేజీ ఛాంబర్ మరమ్మత్తులు చేసి నూతన పైప్ లైన్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించిన్నట్లు వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అబ్దుల్ పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన యార్లగడ్డ

**గన్నవరం జులై 26 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.14.30 లక్షల ఎల్ఓసిలు, చెక్కులను ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రోగుల కుటుంబ సభ్యులకు అందజేశారు. గన్నవరం మండలం తెంపల్లి గ్రామానికి చెందిన మెరుగుమాల రంగమ్మ కు రూ.2.50 లక్షలు, బుద్ధవరం గ్రామానికి చెందిన తాడిశెట్టి పల్లవికి లక్ష రూపాయలు, విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామానికి చెందిన పుండ్రోతు వాన్స్ కు రూ.8లక్షలు, బాపులపాడు మండలం ఏ సీతారాంపురం గ్రామానికి చెందిన ములుగు మాటి ఎవంత్ కు రూ.80వేలు, ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామానికి చెందిన తంగళ్ళమూడి ప్రేమ్ చంద్ కు రూ. 2లక్షలు చొప్పున వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ఓసిలు, చెక్కులు మంజూరు కాగా శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు వీటిని రోగుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి వరమని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి సాయం అందిస్తున్నట్లు చెప్పారు. పేద రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.







EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### దూదేకుల అన్ని రంగాల్లో రాణించిన ఘనత మన ముఖ్యమంత్రి

## చంద్రబాబు నాయుడు ది : మాజీ ఎస్పీ షేక్షావలి

**పామిడి జులై 26 సూర్య న్యూస్:**గత ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో మాత్రమే దూదేకులను ఉపయోగించుకొని కాలయాపన చేశారు చంద్రబాబు నాయుడు మాత్రం



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు అందులో భాగంగానే మాజీ ఎస్పీ షేక్షావలి పాత్రికేయులు సమా వేశం ఏర్పాట చేశారు మాజీ ఎస్పీ షేక్షావల్లి మాట్లాడుతూ దూదేకుల ను గతంలో అనంతపురం జిల్లా చైర్పర్సన్ గా చమన్ సాబ్ పామిడి మున్సిపల్ చైర్మన్ గౌష్ ఎంపిక విషయంలో ఎమ్మెల్యేలకు చెప్పి చేసిన ఘనుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.చంద్రబాబు అన్ని విధాల రాష్ట్రానికి అభివృద్ధి చూపిస్తాడని నమ్మకంతోనే జనసేన పార్టీ వ్యవస్థాపకుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా అన్ని రకాల ఆలోచన చేసి కూటమి ప్రభుత్వం చేయడానికి ఎంతో కష్టపడ్డాడు రాబోయే రోజుల్లో కూడా రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేశారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా పర్యటనను

## జయప్రదం చేయండి

**దేవనకొండ జూలై 26 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిజెపి నూతన అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్ కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా ఈనెల 29న కర్నూలుకు రానున్నారు.ఈ



పర్యటన ను మండల బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దేవనకొండ బిజెపి మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి పార్టీని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర అధ్యక్షులు జిల్లాల పర్యటన చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు జిల్లా నలుమూలల నుండి పార్టీ శ్రేయోభిలాషులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు జంగం వీరయ్య, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి, మండల ఉపాధ్యక్షులు ఉసేని, మండల నాయకులు పల్లె దొడ్డి రాముడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మఠంలో బంగారు పల్లకిలో మృత్తిక బృందావనం ఊరేగింపు

**మంత్రాలయం జూలై 26సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శనివారం శ్రీ రాఘవేంద్ర స్వామి మృతిక బృందావణాన్ని



బంగారు పల్లకిలో అధిష్టించి శ్రీ మఠం ప్రాకారంలో ఆశేష భక్త జనుల మద్య భాజా భజంత్రీలు నడుమ శ్రీ రాఘవేంద్ర స్వామి ని స్మరిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బంగారు పల్లకి సేవా కర్తలకు పేరు గోత్ర నామాలపై సంకల్పం చేసి పూజలు నిర్వహించారు. శ్రీ మఠం అర్చ కులు సేవా కర్తలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈకార్యక్రమంలో వ్యాసరాజాచార్ మరియు సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎన్ ఐసిఈ జోనల్ రౌండ్ కు శాంతిరాం

## ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక

**పాణ్యం జులై 26సూర్య న్యూస్:** మండల పరిధిలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల జూలై 26, 2025సిఎస్ఈ డేటా సైన్స్ విభాగాల నుండి అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు




AICTE,IIT మద్రాస్ మరియు %××% బాంబేలతో కలిసి ఎక్స్ట్రా-సి నిర్వహించిన NICE (నేషనల్ ఇంటర్-కాలేజ్ క్రాస్వర్డ్ ఎక్స్పెడిషన్ 2025) పోటీ యొక్క జోనల్ రౌండ్కు ఎంపిక కావడం శాంతిరామ్ ఇంజనీ రింగ్ కళాశాలకు గర్వకారణం. ఎంపికైన విద్యా ర్థులు సౌత్ జోన్కు ప్రాతినిధ్యం వహిస్తారు,ఈ ప్రాంతంలోని అగ్రశ్రేణి సంస్థలతో పోటీ పడతారు.జోనల్ రౌండ్ విజేతలు జాతీయ స్థాయి గ్రాండ్ ఫినాలేకు చేరుకుంటారు,ఇది వారి సృజనాత్మక ప్రయాణంలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రహ్మణ్యం విద్యార్థుల విజయాన్ని ప్రశంసించారు,వారి అంకితభావం మరియు పనితీరుపై అపారమైన గర్వాన్ని వ్యక్తం చేశారు. యువతలో ఆవిష్కరణ మరియు నాయకత్వాన్ని పెంపొందించడంలో ఇటువంటి వేదికల ప్రాముఖ్యతపై మాట్లాడుతూ, రాబోయే జోనల్ సవాలుకు వారు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. యాజమాన్యం,సిబ్బంది విద్యార్థులను వివిధ స్థాయిల పోటీలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి మార్గనిర్దేశం చేసిన కోఆర్డినేటర్ లావణ్య కృషిని అభినందించారు.

### వాల్తేరు డిఆర్ఎం లలిత్ బోహ్రాను కలిసిన

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్:** వాల్తేర్ డివిజన్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రాను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.పూల బొకే



అందజేసి శాలువాతో సత్కరించి అభి నందనలు తెలియజేశారు. అనంతరం పార్వతీపురం జిల్లాలోని పలు రైల్వే సమస్యలను డిఆర్ఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా నర్సిపురం, బెలగాం స్టేషన్లలో కొన్ని రైళ్ల నిలుపుదల గురించి డిఆర్ఎంకు వివరించారు. గతంలో నర్సిపురం స్టేషన్లో గుంటూరు,దుర్గ్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలిపే వారని,ఇటీవల వాటిని నిలపకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు డిఆర్ఎంకు తెలియజేశారు.అలాగే కొన్ని కొత్త ట్రైన్లు నర్సిపురం, బెలగాం స్టేషన్లలో ఆగడం లేదని, వాటి నిలుపుదలపై చర్యలు తీసుకుని ప్రజల ప్రయాణాలకు మార్గం సుగమం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన డిఆర్ఎమ్ బోహ్రా, అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# పేదల అభివృద్ధికి మార్గం పీ4 పాలసీ

### జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**హిందూపురం జూలై 26సూర్య న్యూస్:** పేదల అభివృద్ధికి మార్గం - పీ4 పాలసీ..బంగారు కుటుంబాలు, మార్గదర్శ కులను వేగంగా గుర్తించి నమోదు చేయాలని..జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు.శనివారం లేపాక్షి మండలం, కంచి సముద్రంలో పీ4 కార్యక్రమంపై జరిగిన గ్రామసభలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ పీ4 పాలసీ ద్వారా పేదల జీవితాల్లో మార్పులు తీసుకువచ్చి గ్రామాభివృద్ధి లో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని విద్యావంతులు,ఎన్నారై లు, ఉపాధ్యాయులు, సంపన్నులు.. ఇలా అన్ని వర్గాలు ఇందులో భాగస్వాములై పేదరిక నిర్మూలనలో తోడ్పడాలని కోరారు.పీ4 పాలసీ కింద బంగారు కుటుంబాల దత్తత, మార్గదర్శుల ఎంపిక, మరియు లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్టు తెలిపారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడినవారికి చేయూతనిస్తూ, వారి జీవితాలను ఉన్నత స్థానాలకు అవకాశం అందరికీ ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలనను ముఖ్య లక్ష్యంగా చేసుకుని జీరో పావర్టీ పి 4 పాలసీ అమలుకు కృత నిశ్చయంతో ముందడుగు వేస్తోందన్నారు.పబ్లిక్ (ప్రభుత్వం), ప్రజలు, దాతలు కలిసి పనిచేసే భాగస్వామ్యంతో సమాజంలో అట్టడుగున వున్న 20 శాతం పేద కుటుంబాలను, అత్యున్నతంగా ఉన్న 10 శాతం సంపన్నుల సహకారంతో అభివృద్ధి చేయడం ఈ పాలసీ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు.వచ్చే ఐదేళ్లలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారని






పేర్కొన్నారు. ఈ మోడల్ ద్వారా వెనుకబడిన కుటుంబాలకు విద్య, ఆరోగ్యం, ఆర్థిక, జీవనోపాధి రంగాల్లో అభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పి4 మోడల్లో భాగంగా గ్రామస్థాయిలో అసమానతలు తగ్గించేందుకు, వనరులను సమర్థంగా వినియోగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదరికాన్ని తగ్గించడమే కాక, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం లక్ష్యమని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ ఏదో రూపంలో మేలు చేసే ధోరణి పెరగాలని, ఉన్నవారు తమ శక్తి సామర్థ్యాన్ని అవసరమున్న వారికి అనుసంధానించి, పీ4 విధానాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పీ4 పాలసీ కింద బంగారు కుటుంబాల దత్తత మార్గదర్శుల ఎంపిక, మరియు లబ్ధిదారుల నమోదు వంటి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. విద్యా, ఆరోగ్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడినవారికి చేయూతనిస్తూ, వారి జీవితాలను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలనుకునే ప్రతిభావంతులు పేదరికం కారణంగా వెనుకబడిపోకూడదని, వారికి చేయూతనిస్తే అద్భుతాలు సాధించగలరని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి వర్గం భాగస్వామిగా మారాలని, అందరి భాగస్వామ్యంతో పీ4 మోడల్ విజయవంతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గంగ లక్ష్మమ్మ, లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపిడిఓ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాస పూజలు ప్రారంభం

**చౌడేపల్లి జులై 26 సూర్య న్యూస్ :** మండలం లోని వెంగళ్ళపల్లి గ్రామ పంచాయతీలో వెలసివున్న, ప్రమాణాలకు నిలయమైన ప్రముఖ పుణ్యక్షేత్రం రాజనాల బండ ప్రసన్న



ఆంజనేయ స్వామి ఆలయం లో శ్రావణమాసం తొలి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ శ్రావణ మాసంలో ప్రత్యేక పూజలు చేయడం, శ్రావణమాసం చివరి ఆది వారం స్వామి వారికి తిరునాల చేయడం ఆనవాయితిగా వస్తుంది. గతం లో ఈ దేవస్థానం గ్రామపంచాయతీ ఆద్వర్యంలో ఉండఘుది.ఐతే ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆద్వర్యంలో ఉండటం వలన ఆలయానికి సంబందించిన అన్ని కార్యక్ర మాలు టిటిడి ఆద్వర్యంలోనే జరుగుతాయి.శ్రావణమాసం అంతా ఇక్కడ విశేష పూజలు జరుపుతారు. అంతే కాకుండా ఏన్నో దొంగతనాలకు, పరిష్కారం కాని సమస్యలు స్వామివారి ఆలయంలో పరిష్కారం అవుతాయి. దొంగలించబడిన వస్తువులు స్వామి వారి చెంత ప్రమాణం చేస్తే అవే ముందుకు వస్తాయి. శ్రావణ మాసంలో ఎక్కువ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

### రాకూర్తివారిపాలెం సొసైటీ అధ్యక్షులుగా...

## బొక్కా వెంకట కుమార్ బాధ్యతలు స్వీకరణ

**కొత్తపేటజూలై 26 సూర్య న్యూస్:** కొత్తపేట మండలం మోడెకూరు పంచాయతీ పరిధిలోని రాకుర్తి వారి పాలెం సొసైటీ అధ్యక్షులుగా బొక్కా వెంకట కుమార్ రాకూర్తి వారి పాలెం సొసైటీ కార్యాలయం వద్ద శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గ్రామ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన బొక్క వెంకట కుమార్ గత పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. బొక్క వెంకట కుమార్ పై ఉన్న సానుకూలత భావంతో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుమార్ ను సొసైటీ అధ్యక్షులుగా ఎంపిక చేశారు. గొలకోటి సూర్యనారాయణ (ఏసు) గన్నవరపు చిన్న జోజి లను సొసైటీ డైరెక్ట్ లగా నియమించారు.ఎమ్మెల్యే సత్యానందరావు ఆశీస్సులతో సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకట్ కుమార్ కు కొత్తపేట మండలం



నాయకులు ముత్యాల బాబ్జి కంఠంశెట్టి శ్రీనివాస్ ధర్నాల రామకృష్ణ రెడ్డి రామకృష్ణ పల్లి ఏసు రెడ్డి శ్రీనివాస్ యల్లమెల్లి జగన్మోహన్ రెడ్డి తాతాజీ బూసి భాస్కరరావు గుబ్బల మూర్తి సరిపెల్ల రాజబాబు గొలకోటి సత్తిబాబు హోతా రాము చిలకలపూడి సుబ్రహ్మణ్యం ఎలమంచిలి వెంకటేశ్వరరావు కోటిపల్లి వెంకట్రావు మైగపుల అమ్మిరాజు చిట్టూరి ఆదినారాయణ కముజు తాతాజీ టి.సీతారామరాజు తదితర గ్రామ కూటమి నాయకులు శుభాశీస్సులు అందజేశారు.

# ఇంట్లోనే మల్టీప్లెక్స్..!

### భారీ ఎల్ఈడి స్క్రీన్ల ఏర్పాటుపై ప్రజలు ఆసక్తి...నెట్టింట్లోకి వచ్చేసిన కొత్త సినిమాలు

### ఊపందుకున్న ఓటీటీ సంస్కృతి.. థియేటర్ల కు తగ్గుతున్న ఆదరణ

### కన్పించని అలనాటి సినిమా సందడి.. సాంకేతికంగా వచ్చిన మార్పులే కారణమా.?

**మణుగూరు జూలై 26 సూర్య న్యూస్:** ఇంటర్నెట్ వినియోగం, ఓటీటీ సంస్కృతి పెరిగిన వేళ.. ఇంట్లోనే భారీ ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాటుపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. పూర్వం ఓ సినిమా రిలీజ్ అయితే థియేటర్ వద్ద ఉండే సందడే వేరు. సినిమా థియేటర్లో ప్రేక్షకుల ఈలలు, చప్పట్లు మార్మోగేవి. పండుగ పూట ఐదు షోలతో రోజంతా సందడే. ఇప్పుడు అటువంటి పరిస్థితి కనీస స్థాయిలో లేదు. పెద్ద హీరోల సినిమాలైతే పర్వాలేదు కానీ.. చిన్న సినిమాలు ఇలా వచ్చి అలావెళ్లిపోతున్నాయి. అసలు థియేటర్ కు వచ్చి సినిమా చూసేవారు కరువవుతున్నారు. దీనికి సాంకేతికతంగా వచ్చిన మార్పులే కారణం. నెట్టింట్లోకి ఇప్పుడు సినిమాలు వచ్చి పడుతుండడంతో థియేటర్ కు వెళ్లిచూసేందుకు ఎవరూ ఇష్టపడడం లేదు. మరోవైపు మల్టీప్లెక్స్ వచ్చిన తరవాత సగటు సామాన్య ప్రేక్షకుడు సినిమా చూడాలంటే ఆర్థికభారంగా మారింది. ఈనేపథ్యంలో చాలామంది ఓటీటీ వైపు మొగ్గు చూపుతున్నారు.

**ఓటీటీ సంస్కృతి:-** ప్రస్తుతం ఓటీటీ సంస్కృతి నడుస్తోంది. ప్రతీ ఇంటా ఇంటర్నెట్ వినియోగం పెరిగింది. ఓవైపు సెల్ఫోన్లు, మరోవైపు 40, 60 ఇంచీల టీవీలు దర్శనమిస్తున్నాయి. 4కే, 5కే క్యూ ఎల్ఈడీలు.. వీటికి అనుసంధానంగా ప్రత్యేక సౌండ్ సిస్టమ్ లు వినియోగిస్తున్నారు. ఇంటి నిర్మాణ సమయంలోనే ప్రత్యేక హెూం థియేటర్లను సమకూర్చుకుంటున్నారు. మరోవైపు అమెజాన్ ప్రైమ్, ఆహా, నెట్ ఫ్లిక్స్, జీ5, సోనీ లైవ్ వంటి 48 రకాల ఓటీటీప్లాట్ ఫామ్లు అందుబాటులోకి వచ్చాయి. దాదాపు వీటి ప్యాకేజీ అంతా తక్కువ ధరకే ప్యాకేజీలు కొంటున్నారు. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు యాప్లను కొనుగోలు చేస్తున్నారు. ఇంట్లోనే భారీ స్క్రీన్లపై నచ్చిన చానెళ్లను వీక్షిస్తూ.. వినోదం పొందుతున్నారు. ఈ క్రమంలో థియేటర్లకు ఆదరణ తగ్గుతోంది. గతంలో




మణుగూరు పట్టణంలో 3 సినిమా థియేటర్లు ఉండేవి. ప్రస్తుతం 2 థియేటర్లు మాత్రమే కొనసాగుతున్నాయి. వాటికి కూడా ప్రేక్షకాదరణ అంతంత మాత్రమే.

**నాలుగు షోలు వేయడం గగనం.!..** థియేటర్లలో ప్రతిరోజూ నాలుగు షోలు వేయడం గగనంగా మారిపోయింది. ప్రస్తుతం ఈ థియేటర్లలను.. సినీ ఎగ్జిబ్యూటర్లే లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నారు. ఆదరణ లేక థియేటర్లు మూత పడడంతో వీటిపై ఆధారపడే వారు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకుంటున్నారు. ఒక్కోథియేటర్లో మేనేజర్, థియేటర్ ఆపరేటర్, సహాయకులు, ఎలక్ట్రిషియన్, స్వీపర్, క్యాంటీన్ అసిస్టెంట్, టిక్కెట్ కౌంటర్.. ఇలా15మంది వరకూ సిబ్బంది ఉండేవారు. కానీ ఇప్పుడు థియేటర్ల నిర్వహణ భారం కావడంతో ఏడు, ఎనిమిది మందితో పని కానిచ్చేస్తున్నారు. విద్యుత్ చార్జీలు పెరగడం, రాయితీలు తగ్గడం వంటి కారణాలతో థియేటర్లు మూతపడుతున్నాయి. కొన్నిపట్టణాల్లో థియేటర్లను కళ్యాణ మండపాలు, షాపింగ్ కాం ప్లెక్సుగా మార్చేస్తున్నారు.



**ఇంట్లోనే వీక్షిస్తున్నాం: స్థానికుడు ఎన్ భాస్కర్ రెడ్డి:-** మణుగూరు పట్టణంలో గతంలో సినిమా రిలీజ్ అయిన వెంటనే థియేటర్ కు వెళ్లి చూసేవారం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. టిక్కెట్ ధరలు పెరగడం, సమయభావం కారణంతో కుటుంబసభ్యులు కలిసిమెలిసి వెళ్లలేని పరిస్థితి. అందుకే ఓటీటీ ప్లాట్ ఫారానికి అలవాటు పడ్డాం. ఇంట్లోనే కుటుంబ సభ్యులమంతా ఒకే దగ్గర కూర్చోని వినోదాన్ని ఆస్వాదిస్తున్నాం.

**నిర్వహణ కష్టమే.!** పట్టణంలోని ఓ థియేటర్ నిర్వాహకుని **ఆవేదన:-**థియేటర్కు ప్రేక్షకులు రావడం తగ్గుముఖం పట్టింది. కేవలం పెద్దహీరోల సినిమాలకు మాత్రమే ప్రేక్షకు లు కనిపిస్తున్నారు. అదీ హిట్ టాక్ వస్తేనే. ప్రధానంగా ఓటీటీ ప్లాట్ఫారంలు థియేటర్లను దారుణంగా దెబ్బతీస్తున్నా యి. కనీసం నిర్వహణ ఖర్చులు కూడా రావడం లేదు.

సూర్య

ఆదివారం 27 జూలై, 2025

# మోగెను కళ్యాణ వీణ

**నెల తర్వాత మోగెనున్న పెళ్లి బాజా...ఈ నెల అంత పూజలు.. పండగలే**

**26 నుంచి వివాహ ముహూర్తాలు**

**నంద్యాల జూలై 25 సూర్య న్యూస్:** పెళ్లి.. జీవితంలో ఓ మధురానుభూతి..అందుకే అందరూ మెచ్చేలా అత్యంత వైభవంగా జరుపుకోవాలని భావిస్తారు. కాస్త ఆలస్యమైనా



అన్ని సవ్యంగా కుదిరాక పెళ్లిళ్లు చేస్తుంటారు. నెల విరామం తర్వాత ముహూర్తాలు ఉండటంతో మళ్ళీ కళ్యాణం వీణ మోగనుంది. ఆషాడ మాసం కారణంగా నిలిచిపోయిన పెళ్లిళ్లు, శ్రావణ శుద్ధ తదియతో మళ్లీ జరగనున్నాయి. ఇప్పటికే శుభముహూర్తాలు నిర్ణయించుకున్న పెళ్లి బృందాలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఎక్కడ చూసినా కళ్యాణ్ మండపాలు ముందుగానే బుక్ అయ్యాయి. ఈనెల ఏడో తేదీ నుంచి వస్త్ర ముహూర్తాలు ఉండడంతో చాలా మంది వివాహాలు, గృహ ప్రవేశాలు, గృహ నిర్మాణ ముహూర్తాలు చేసుకుంటున్నారు. శుక్రవారం నుండి శ్రావణం సందడి ప్రారంభమైనది.

**పూజలు పండుగలు..** శ్రావణమాసంలో పర్వదినాలు అధికంగా ఉన్నాయి. ఈనెల 28న చతుర్థి వ్రతం, 29 న నాగ పంచమి. ఆగస్టు 8 వరలక్ష్మీ వ్రతం, ఆగస్టు 9 రాఖీ పౌర్ణమి, ఆగస్టు 16 కృష్ణాష్టమి ఉన్నాయి. ఈనెల 28, ఆగస్టు 4, 11,18 తేదీలు శ్రావణ సోమవారాలు, ఆగస్టు 2,8,15,22 తేదీలు శ్రావణ శుక్రవారాలు, ఆగస్టు 2,9 ,16,23 తేదీలు శ్రావణ శనివారాలు ఉన్నాయి. ఈ రోజుల్లో పూజలు, ప్రత్యేక కార్యక్రమాలతో భక్తులు బిజీగా గడపనున్నారు.

**మళ్లీ మంచి రోజులు...** జూన్ 10వ తేదీ నుంచి ఆషాడ మాసం మొదలుకొని జూలై 24వ తేదీ వరకు ఆషాడ మాసం వల్ల సుమారు రెండు నెలల పాటు వివాహాలకు ముహూర్తాలు లేవు. శ్రావణమాసం రావడంతో మండపాలు ముస్తాబు చేసేవారు మొదలుకొని పురోహితులు, ఫోటో, వీడియో గ్రాఫర్ లు, ఈవెంట్లు నిర్వాహకులు, వస్త్ర దుకాణాలు, పూలు, పండ్ల వ్యాపారులు, ప్రింటింగ్ ప్రెస్, నగల దుకాణాలు, క్యాటరింగ్ వంటి వారికి శ్రావణ శోభ రానుంది.

**సరికొత్త పోకడలు...** గతంలో వివాహ వేడుకలు అంటే బ్యాండ్ మేళాలు, భాజా భజంత్రీలు, పూల మండపాలు, వీడియో షూటింగ్ లు వంటివి చాలా కామన్ గా ఉండేవి. ఇప్పుడు పూర్తిగా ట్రెండ్ మారింది. వివాహ ముహూర్తానికి ముందే సంగీత్ కార్యక్రమాలు నిర్వహించడం, ప్రీ వెడ్డింగ్ షూట్ల కోసం ఇతర లొకేషన్లకు, ప్రకృతి, చారిత్రక ప్రాంతాలకు వెళ్తున్నారు. సినిమాటిక్ గా వధూవరులే స్పెషల్ సాంగ్స్ రూపకల్పన చేసి అవి ముందుగానే సోషల్ మీడియాలో విడుదల చేయడం, కళ్యాణ వేదికపై ఏర్పాటు చేసిన ఎల్ఈడి తెరలపై ప్రదర్శించడం ఇలా భిన్నంగా వేడుక నిర్వహిస్తున్నారు.

**ముహూర్తాలు ఇలా..** శ్రావణమాసం శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న.. ఈనెల 26 నుంచి వివాహ ముహూర్తాలు ఉన్నాయి. శ్రావణమాసం ఆగస్టు 23 తో ముగియనున్నది. కానీ అమావాస్యమందు ఆగస్టు 18 వరకే శుభకార్యాలకు అనువుగా ఉంటుందని పండితులు తెలుపుతున్నారు. ఈనెల 26,29,30,31, ఆగస్టు1, 3,6,7,8,9, 10,13,14,17,18 తేదీల్లో వివాహ ముహూర్తాలు ఉన్నాయి. మళ్లీ సెప్టెంబర్ 24వ తేదీ వరకు శుభముహూర్తాలు ఉండవు.

## కొండూరు లో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం


**హిందూపురంజూలై 26సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గ పరిధిలోనీ లేపాక్షి మండలం కొండూరు, కల్లూరు, మానేంపల్లి పంచాయతీలలో వైసీపీ మండల కన్వీనర్ సయ్యద్



నిసార్ ఆధ్వర్యంలోహిందూపురం ఇంచార్జ్ దీపిక పాల్గొనీ బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రతి గడపగడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను గాలికి వదిలేశారని. అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్న ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని. చంద్రబాబు ని నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారని,ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమనించి రాబోవు రోజులలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అన్న దానం సేవా కు 63000 రూపాయలు విరాళం

**మంత్రాలయం జూలై 26 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద లో వెలసిన శ్రీ నరసింహ స్వామి (ఉరుకుంద



ఈరన్న స్వామి) దేవస్థానానికి కర్నూలు వాస్తవ్యులు వీరయ్య కుటుంబ సభ్యులు 63000 రూపాయలు అన్న దానం సేవా కు విరాళంగా ఇచ్చారని ఆలయ అధికారులు విలేకరుల కు తెలిపారు. వారికి దేవస్థానం అర్చకులు స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు, పూలమాతో సత్కరించి ప్రత్యేక దర్శనం కల్పించారు.

**సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని**

## వేగవంతం చేయాలి

**ఆలూరు టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్**

**ఆలూరు జూలై 26 సూర్య న్యూస్ :** టీడీపీ అధిష్టానం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ను అందరూ కలసి కట్టుగా వేగవంతం చేసి నెలాఖరులోగా పూర్తి



చేయాలని ఆలూరు టిడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ కోరారు.శనివారం ఆలూరు టిడిపి కార్యాల యం లో నిర్వహించిన విలేఖర్ల. సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ కార్య క్ర మం ను చురుకుగా నిర్వహించిన ప్రతి మండల కన్వీనర్, క్లస్టర్ ఇంచార్జి,బూత్ ఇంచార్జీ లను ఆయన అభినందించారు.ఇదే ఉత్సాహం తో మరో నాలుగు రోజులు కష్టపడి ప్రతి ఇంటికి వెళ్ళి సుపరిపాలన లో ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించి లక్ష్యని పూర్తి చేసి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ల కు మంచి పేరు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ యాదవ్, నెట్టప్ప, గుండయ్య, మసాల జగన్, ఆంజనయ్య మీసేవ రాము పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పేట మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ పదవి ఎస్సి మహిళకే :సిపిఎం

**జగ్గయ్యపేట జూలై26 సూర్య న్యూస్:** హైకోర్టు తీర్పు ప్రకారం జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ పదవి ఎస్ సి మహిళ కే ఇవ్వాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్, జగ్గయ్యపేట పట్టణ, మండల కార్యదర్శి ఎస్ నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పట్టణంలోని డివిఆర్ నగర్ లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని మొదట ఎస్సీ మహిళకి కేటాయించగా, స్థానిక ప్రజాప్రతినిధులు అడ్డదారిలో ఓసి కి ఇవ్వాలని చూడడాన్ని సిపిఎం తప్పు పడుతుందన్నారు. ఎస్సీ మహిళకు కేటాయించాల్సి ఉండగా స్థానిక ప్రజాప్రతినిధులు ఓసి




కేటాయించగా ఎస్సీలు హైకోర్టుకి వెళ్ళటంతో హైకోర్టు ఎస్సీ మహిళకే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వాలని తీర్పును ఇవ్వడం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం, అధినాయకులు ఎస్సీ మహిళలను మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించాలని కోరారు. హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఓసీలకు కట్టబెట్టడానికి ఇప్పటికీ ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని వ్యవసాయ మార్కెట్ యార్డ్ పదవిని ఎస్సీ మహిళకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కోట కృష్ణ,సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా,కోట రవి కుమార్,డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**

## జన్మదిన వేడుకలు

**పులివెందుల టౌన్ జూలై 26 సూర్య న్యూస్ :** పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జన్మదిన వేడుకలను శనివారం వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా



కేక్ కట్ చేసి చైర్మన్ వరప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఆయన నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం వల్లెపు వరప్రసాద్ జన్మదిన శుభ సందర్భంగా లీలావతి చారిటబుల్ ట్రస్ట్ నందు నగిరిగుట్ట కు చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త కలందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు మున్నా, మహి, కార్తీక్, ఆది, ప్రేమ్ చంద్, సిద్ధిక్, నరేంద్ర, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సత్య గంగమ్మ ప్రతిష్ట మహోత్సవం

**చౌడేపల్లి జుల్ 26 సూర్య న్యూస్ :** మండలం లోని పరికిదొన గ్రామంలో గ్రామంలో సత్యగంగమ్మ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం స్థానిక వేలూరి



సుబ్రహ్మణ్యం ఆధ్వ ర్యంలో గ్రామస్తుల సహా య సహాకారాలతో హరినాథ్ దీక్షితులు పూజా కార్యక్రమాలు బహు ముచ్చటగా జరి గాయి. ప్రతిష్ట నుండి నలభై ఒక రోజు అను నిత్యం పూజలం చేయ బడునని, అలాగే ప్రతిష్ట జరిగిన శనివారం రోజున అన్నదానం, అభిషేకాలు జరుగునని నిర్వాహకులు తెలియజేశారు. గ్రామస్తులు ప్రతి రోజు కొంఃదరు చొప్పున పూజలు చేయనున్నారు.

**మీ ఒక్క రక్తపు బొట్టు...మరొకరికి**

## ప్రాణపు బొట్టు కావచ్చు

**గుంతకల్లు జూలై 26 సూర్య న్యూస్ :** రక్తదానం అనేది దాదాపుగా ప్రాణదానం లాంటిది ప్రతి రెండు సెకండ్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం ఉంటుంది.నేటికీ రక్తదానం పై అనేక




అపోహలు ఉన్నాయి. రక్తదానం చేయడం వల్ల బలహీనతకు దారితీస్తుందని చాలా మంది అనుకుంటుంటారు. అలాగే అనేక వ్యాధులకు దారితీస్తుందని అపోహ పడుతుంటారు. అయితే రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యత. ఆసుపత్రికి వెళ్ళే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది. కొన్నిసార్లు రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారు. భారతదేశంలోనే కాదు అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా రక్తదానం చేయడంలో చాలా నిరాకరిస్తున్నారు. రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతి. రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే. మనం ఇచ్చే రక్తం ఆ రోజు కాకపోయిన మరో రోజు ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుంది.అయితే ప్రాధన్యత గల అంశంపై చాలా మందిలో అవగాహన కొరవడింది. రక్తదానం మన శరీరానికి ఎలాంటి హాని కలిగించదని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు, కానీ అది మనకు అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తుంది. రాయలసీమ అంటే రక్తదాతల సీమ గుంతకల్లు పట్టణంలోని స్వప్న హాస్పిటల్ నందు నందిని అనే పేషెంట్ కు గర్భసంచి ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ రక్తం రెండు యూనిట్లు అవసర%శీ% కాగా గుంతకల్లు పట్టణంలోని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని మరియు నరేష్ ని సంప్రదించగా రక్త దాతలు బి పాజిటివ్ కార్పెంటర్ దస్తగిరి నీ మరియ గంగలాపురం గ్రామానికి చెందిన బి పాజిటివ్ గణేష్ కి సమాచారం ఇవ్వగా వెంటనే వాళ్ళిద్దరూ స్పందించి పట్టణంలోని గోపి బ్లడ్ బ్యాంకు కి వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ఇద్దరికీ మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున ధన్యవాదములు తెలిపారు.బి పాజిటివ్ కార్పెంటర్ దస్తగిరి 33 వ సారి రక్తదానం చేశారు.

**వైసిపి విధ్వంస పరిపాలన సరిచేస్తూ...**

# రాష్ట్ర అభివృద్ధి ముందడుగు

**మంత్రి బీసీ జనార్ధన రెడ్డి, ఎమ్మెల్యే బండారుల వ్యాఖ్య**

**రూ.3.05కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, పాల్గొన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు**

**రావులపాలెం జూలై 26 సూర్య న్యూస్:** కూటమి పరిపాలనలో వైసిపి ఐదేళ్ల విధ్వంసాన్ని సరిచేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి కి ముందడుగు వేస్తున్నామని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు అన్నారు.







శని వారం కొత్తపేట నియో జకవర్గం రావులపాలెం మండలం గోపాలపు రంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గ పర్యటనకు వచ్చిన మంత్రికి ఎమ్మెల్యే బండారు ఆత్మీయ స్వాగతం పలికారు. ముందుగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గోపాలపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన నిర్వహించారు. గోపాలపురం సిద్ధార్థ నగర్ లో గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీలను ప్రారంభించారు. అనంతరం స్థానిక యాళ్లవారి వీధి లో సంత మార్కెట్ వద్ద గ్రామపంచాయతీ నిధులు రూ.60 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, డ్రైనేజీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. గోపాలపురం లాకుల వద్ద రూ.1.70 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ బి రహదారి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక గౌడ కమ్యూనిటీ హాలు వద్ద సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారుతో కలిసి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఆ తరువాత జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కూటమి పాలనలో ఏ ఇంటికి వెళ్లినా, ఏ గడప తట్టినా తల్లుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేశారని, కనీసం గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు కూడా వేయించలేదని దుయ్యబట్టారు. రోడ్లపై గుంతలను సైతం పూడ్చలేదని విమర్శించారు.కొత్తపేట నియోజకవర్గానికి అనుభవజ్ఞుడైన మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు స్థానిక ప్రజలను అభినందిస్తున్నానన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా గోపాలపురంలోనే రూ.5కోట్ల నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమన్నారు. తరువాత ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని బటన్లు నొక్కేది పాలన కాదని, పరదాల చాటున దాక్కునేది పాలన కాదని, ప్రజల్లోకి వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించేదే నిజమైన పాలనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరూపిస్తున్నారని వ్యాఖ్యానించారు. 2014- 19 మధ్య మన ప్రభుత్వంలో జరిగిన రహదారులు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు తప్ప వైసీపీ హయాంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదన్నారు. మరలా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ఈ అభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు.కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వ్యాఖ్యానించారు. గోపాలపురంలోనే అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడమే ఇందుకు నిదర్శనమన్నారు. తనకు తన స్వగ్రామం వాడపాలెం ఎంతో గోపాలపురం కూడా అంతే ముఖ్యమని వ్యాఖ్యానించారు. ఆ మాటకొస్తే నియోజకవర్గం లోని ప్రతి గ్రామం వాడపాలెంతో సమానమని వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి రెండు పరుగులు పెడుతున్నాయని వ్యాఖ్యానించారు. అనంతరం పొడగట్లపల్లి లక్ష్మీపేట లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.45 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,కె వి సత్యనారాయణ రెడ్డి, అయినవిల్లి సత్తిబాబు గౌడ్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరిఖనికి ఎక్స్ ప్రెస్ బస్సులను పునరుద్ధరించాలి

**సూపర్ లగ్జరీ బస్సులను రద్దు చేయాలి**

**ఉచిత బస్ సౌకర్యాన్ని పక్కదారి పట్టిస్తున్న మేనేజర్**

**డియంకు వినతి పత్రం అందించిన ఐద్వా**

**మణుగూరు జూలై 26 సూర్య న్యూస్:** మణుగూరు నుండి గోదావరిఖని వరకు ఎక్స్ ప్రెస్ బస్సులను నడిపించాలని ఐద్వా నాయకులు పిట్టల నాగమణి, తోట పద్మ డిమాండ్ చేశారు. శనివారం ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మణుగూరు డిపో మేనేజర్ కే శ్యాంసుందర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఐద్వా నాయకులు మాట్లాడుతూ సింగరేణి మణుగూరు ఏరియా నుండి గోదావరిఖని వరకు రెండు ఎక్స్ ప్రెస్ బస్సులను రద్దుచేసి సూపర్ లగ్జరీ బస్సులను నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా పథకం మహాలక్ష్మీ నీ డిపో మేనేజర్ పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బస్సులను రద్దు చేయడం వలన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సింగరేణి ప్రాంతాల మధ్య రాకపోకలు అధికంగా ఉండడం కారణంగా మహిళలు ప్రయాణిస్తున్న ఈ మార్గంలో ఎక్స్ ప్రెస్లను బస్సులను రద్దు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గోదావరిఖనికి నడిపే సూపర్ లగ్జరీ బస్సులను రద్దు చేయాలని కోరారు. ఎక్స్ ప్రెస్ బస్సులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గతంలో విశాఖపట్నం కు మూడు సర్వీసులు నడిచేవని అన్నారు. వాటిని పూర్తిగా రద్దు చేయడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని విశాఖపట్నం బస్సులు నడిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వాన్ నాయకులు పిట్టల నాగమణి, మండల కార్యదర్శి తోట పద్మ, కోంద్రుగౌరీ, బండారు సారిక, సిఐటియు ప్రజా సంఘాల నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, బొల్లం రాజు, సున్నం మల్లేష్, గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సహకారం అందిస్తా...

**: సింగల్ విండుచైర్మన్ రఘు**

**ఎమ్మెల్యే పులివర్తి నాని సేవల పై పలువురు ప్రశంసలు**

**చిన్నగొట్టిగల్లు జూలై 26 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో వ్యవస్థ ద్వారా రైతులకు అందిస్తున్న సంక్షేమాలను అన్నింటిని అందిస్తానని చైర్మన్ సిరివేలు రఘు పేర్కొన్నారు. శనివారం ఎర్రవారి పాలెం మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యవర్గ ప్రమాణ మహోత్సవ కార్య క్రమం జరిగింది. సింగల్ విండో చైర్మన్ రఘు మాట్లాడుతూ కూటమి శ్రేణుల సమన్వయంతో ఎమ్మెల్యే పులివర్తి నాని తనపై నమ్మకంతో చైర్మన్ పదవిని ఇవ్వడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ్ మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలుగా కృషి చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు మాట్లాడుతూ సింగిల్ విండో పదవులు తెలుగుదేశం పార్టీ నాయకులకు 30 ఏళ్ల నాటి కల అన్నారు. నేడు ఆ కలను ఎమ్మెల్యే పులివర్తి నాని రూపంలో నెరవేర్చబడిందన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలుపుతూ ఐక్యమత్యంతో అభివృద్ధిని సాధిద్దామని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ అన్న సముద్రం మధు మాట్లాడుతూ రైతులకు అందించే సేవలతో సహకార సంఘం పరపతి పెరగాలన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నానితో మండల అభివృద్ధికి మహర్దశ కలిగిందన్నారు. ఎమ్మెల్యే ప్రజలకు చేస్తున్న సేవలో ఎనలేనివని కొనియాడుతూ మరింత సహకారంతో అభివృద్ధి దిశగా అడుగులేద్దామని అందుకు అందరూ కలిసికట్టుగా తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. యువ నాయకుడు నిరంజన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని సాకారం అభినందనీయమన్నారు. సింగిల్ విండో సేవలుతో తెలుగుదేశం పార్టీ మరింతగా ప్రజాదరణ పొందుతుందని ఆయన తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పాలకవర్గ చైర్మన్ రఘు డైరెక్టర్లు నాగరాజు, దేవేంద్ర నాయుడు లను ఘనంగా సన్మానించి తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## ముస్లిం స్మశాన వాటికల...

# ముళ్ళు కంపలు తొలగింపు

**నందవరం జూలై 26 సూర్య న్యూస్:** మండలం లోని మాచపురం గ్రామంలో శనివారం ముస్లిం స్మశాన వాటికలో ముళ్ళు కంపలు తొలగించడం జరిగిందని, టిడిపి యువ నాయకుడు బడేసాబ్ వలి ,గ్రామ అధ్యక్షుడు రంజాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో స్మశాన వాటికలకు మహర్దశ కలిగిందని, తెలిపారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడేవారని, ఈ విషయం ఎమ్మెల్యే బీవీ దృష్టికి తోసుకు వెళ్లగా ఇందుకు ఆయన స్పందించడం జరిగిందని అన్నారు. మాచాపురం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాలు మేరకు మరియు మండల టిడిపి కన్వీనర్ ఖాసింవలి ఆదేశాలు ఎన్నో సంవత్సరాలుగా ముళ్ళకంపలు పిచ్చి మొక్కలతో నిండిన ముస్లిం స్మశాన వాటికల ముళ్ళు కంపలు జెసిబి తో తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు. నాయకులు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ కడప పర్యటన

**పర్యటన విజయవంతానికి ప్రణాళికలు సిద్ధం చేసిన బీజేపీ నేతలు**

**పులివెందుల టౌన్ జూలై 26సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖకు ఇటీవల రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన గౌరవనీయులు పి.వి.ఎన్. మాధవ్ తమ తొలి పర్యటనలో భాగంగా కడప జిల్లా లోని మొదటి గడప అయిన దేవుని కడప ను సందర్శించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో జిల్లాలో మాధవ్ నాయకత్వం పార్టీకి మార్గదర్శకంగా నిలుస్తుందని కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన రాకను ఘనంగా స్వాగతించేందుకు పులివెందులలో బీజేపీ నేతలు, కార్యకర్తలు విశేషంగా కృషి చేస్తున్నారు. మాజీ జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి, ఈ సందర్భాన్ని చారిత్రక ఘట్టంగా మలచేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని, రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను విజయవంతంగా జరిపించాలని స్టేట్ కల్చరల్ కన్వీనర్ భాను ప్రకాష్, సీనియర్ నాయకులు తిరుపాల్ రెడ్డి, పులివెందుల ప్రెసిడెంట్ వై.నవీన్, అనిల్ కుమార్ కోరారు.



# రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయం

**28 నా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ నంద్యాలకు రాక...బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు**

**నంద్యాల జూలై 26 సూర్య న్యూస్ :** రాయలసీమ అభివృద్ధి చేయడమే బిజెపి ధ్యేయమని,గత ప్రభుత్వాలు,పాలకులు రాయలసీమ సమస్యలు పట్టించుకోలేదని బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు విమర్శించారు.నంద్యాల బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నూతన సారధి పి.వి. ఎన్.మాధవ్ అధ్యక్షులుగా అయిన తర్వాత మొట్టమొదటగా రాయలసీమను ఎన్నుకోవడం రాయలసీమ వాసుల అదృష్టం అన్నారు.రాయలసీమ టూరు నంద్యాల జిల్లాను ఎన్నుకోవడం ముఖ్య కారణం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ లో బూత్ స్థాయినుంచి బలోపేతం చేయడానికి ఎన్నుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వంలో ఒప్పందంలో భాగంగా వచ్చే ఎంపీటీసీ, జెడ్పీటీసీ,మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలు,లోకల్ బాడీ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటేవిధంగా,పార్టీ కార్యకర్తల బలమైన నిర్మాణం,బలోపేతం చేయడమే లక్ష్యంగా చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు... సంస్యగత ఎన్నికల్లో భాగంగా బూతు స్థాయినుంచి రాష్ట్ర కమిటీ నిర్మాణం,రాష్ట్ర అధ్యక్షుల నియామకం తో పూర్తి స్థాయి లో కార్యకర్తలను తయారుచేయడమే లక్షం అన్నారు.రాయలసీమ అభివృద్ధి ద్యేయంగా బిజెపి పార్టీ ముందుకు సాగుతుందని 2017 లో మంచినీటి సమస్య పరిష్కారం కోసం చేపట్టిన అమృత స్కీమ్ నత్తనడక నడిచి 7,8 ఏళ్లు గడిచినా సరైన ఫలితాలు చూపించ లేకపోయారన్నారు. కేంద్ర నిధులతో జాతీయ రహదారులు, నూతన రైల్వే మార్గాలు,గ్రామాల్లో సి.సి.రోడ్లు,డ్రైన్ లు, మరుగుదొడ్లు, నివాస గృహాలు, ఉచిత రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ పథకాలు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రూపు దిద్దుకుంటున్నాయి అని పేర్కొన్నారు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్.మాధవ్ కేంద్ర నిధులు,పథకాలు ప్రజలకు పూర్తి స్థాయిలో చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. అందులో భాగంగానే ఆయన 27 రాత్రి నంద్యాలకు చేరుకొని సూరజ్ గ్రాండ్ లో బసచేసి,28 న శాఖకు హాజరై ,7 గంటలకు పట్టణంలో ఒక ప్రాంతంలో చాయ్ పై చర్చ కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై ప్రజలతో ముచ్చటిస్తారని అన్నారు.జిల్లా పార్టీ కార్యాలయంలో 9 గంటలకు అల్పాహారం ముగించుకొని కాసేపు గ్రామ స్థాయి కార్యకర్తలను పలకరిస్తారన్నారు. పద్మావతీ నగర్ ఆర్చి నుంచి శోభాయమానంగా,పట్టణ మంతా శోభా వచ్చేలా తీర్చిదిద్దుతూ వేలాది బిజెపి నాయకులు,కార్యకర్తల మధ్య శోభాయాత్ర మున్సిపల్ కార్యాలయం మీదుగా సౌజన్య ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకుంటుందని అన్నారు.అక్కడ సమావేశం అనంతరం సాయంత్రం జిల్లా పార్టీ కార్యాలయంలో 4 నుంచి 5 వరకు కేవలం మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ కార్యక్రమం ఉంటుందన్నారు.చిట్ చాట్లో జిల్లా సమస్యలు, రాయల సీమ సమస్యలు, రోడ్లు, రైల్వే, వ్యవసాయ, రావాల్సిన కళాశాలలు, కేంద్ర పథకాలు తో పాటు అన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని రావాలన్నారు.సాయంత్రం స్టేట్ బ్యాంక్ కాలనీలో ప్రముఖ రామకృష్ణా విద్యా సంస్థల అధినేత జి.రామకృష్ణా రెడ్డి నివాసంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో మేధావులు,వ్యాపార వర్గాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ వివిధ రంగాల్లో నెలకొన్న సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొనిపోయి సమస్యలు తీర్చే ప్రయత్నం చేయడమన్నారు. రాష్ట్ర స్థాయి సమస్యలు కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయిన బిజెపి పార్టీ ప్రజల వెంట ఉంటుందని అనేదానికి నిదర్శనం అన్నారు.ప్రధానంగా నంద్యాల జిల్లాలో నెల కొన్నసమస్యలు, దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు మంచి అవకాశమన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నంద్యాల పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నిమ్మకాయల సుధాకర్, కసెట్టి చంద్రశేఖర్,పసుపుల రవి కుమార్, ఉపేంద్రనాథ్ రెడ్డి, మురళీధర చౌదరి పాల్గొన్నారు.



## కౌలు రైతులు తప్పనిసరి

# కార్డులు తీసుకోవాలి

**తహసీల్దార్ శ్రీనివాసులు**

**నందవరం జూలై 26 సూర్య న్యూస్:** మండలంలో ఉన్న అర్హులైన కౌలు రైతులందరూ తప్పనిసరిగా కౌలు రైతుల కార్డులు తీసుకోవాలని ,తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు.శనివారం నందవరం లో స్థానిక పంచాయితీ కార్యాలయం నందు గ్రామసభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ .అర్హులు అయిన కౌలు రైతులు అందరూ తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు తీసుకోవాలని ,ఈ కౌలు రైతు కార్డులు వలన రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చే పంట నష్ట పరిహారం, పంటల బీమా, ధాన్యం కొనుగోలుకు, వ్యవసాయ యాంత్రీకరణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ రవీంద్రా రెడ్డి, విఆర్ఓలు ,నరసప్ప, రామేశ్వరమ్మ, విఅర్ఏ లు కోదండ,బజారి, మునిస్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పి4 సర్వేపై సమీక్ష సమావేశం

**హొళగుంద జూలై 26 సూర్య న్యూస్:** మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పి4 సర్వే పై హౌసింగ్ పీడీ, తాలూకా ప్రత్యేక అధికారి చిరంజీవి, ఎంపీడీవో విజయ లలిత హౌసింగ్ ఏఈ రవి వర్మ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అధికారులు హౌసింగ్ పనులను వేగవంతం చేసి నిరుపేదలందరికీ పక్కా గృహాలు మంజూరు అయ్యేలా చూడాలన్నారు.తదనంతరం తాలూక ప్రత్యేక అధికారి చిరంజీవి బంగారు కుటుంబంను సందర్శించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నిజాముద్దీన్, ఏపీవో, ఇంజనీరింగ్ సహాయకులు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



## కరువు సీమకు జలకళనిచ్చిన

# అపర భగీరథుడు కెఈ. కృష్ణమూర్తి

**68 చెరువుల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కేఈ కృష్ణమూర్తి పేరు నామకరణం చేయాలని డిమాండ్**

**గత తెలుగుదేశం ప్రభుత్వంలోనే 70%శాతం పనులు పూర్తి చేశాం**

**పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ నబీ సాహెబ్,టిడిపి క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు మర్రి శ్రీరాములు**

**క్రిష్ణగిరి జూలై 26 సూర్య న్యూస్ :** కరువు నేలపై జల పరవాళ్ళు చూడాలని మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి సహకారంతోనే 68 చెరువులకు హంద్రీనీవా ప్రధాన కాలువ నుంచి



మోటార్లతో నీటిని ఎత్తిపోస్తూ కటారుకొండ పంచాయతీలోని కొండపై ఉన్న కంట్రోల్ పాయింట్ కు పంపించి. అక్కడి నుంచి మూడు మార్గాల్లో పైపుల ద్వారా గ్రావిటీతో చెరువులకు మళ్లించి డోన్, ప్యాపిలి, క్రిష్ణగిరి, మద్దికెర, తుగ్గలి, వెల్దుర్తి, దేవనకొండ, కల్లూరు, పత్తికొండ మండలాల పరిధిలో 68 చెరువులకు నీటిని తరలించి 10,397 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలని ప్రణాళికను,ఏర్పాటు చేశారని పత్తికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ నబీ సాహెబ్,టిడిపి క్రిష్ణగిరి మండల అధ్యక్షుడు మర్రి శ్రీరాములు వారన్నారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 191.75 కి.మీ మేర పైపులైను పనులు చేపట్టాల్సి ఉంది. 68 చెరువులకు గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న చెరువులకు నీళ్లు నింప లేదన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులను మభ్యపెడుతూ అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తూ వచ్చిందన్నారు.కేఈ కృష్ణమూర్తి 68 చెరువులకు నీళ్లు సాధిస్తేనే రైతుల పంట పొలాలను సస్యశ్యామలంగా ఉండాలని ఉద్దేశంతోనే కృషి చేశారన్నారు.అయితే ఏది ఏమైనా ఈ ప్రాంత ప్రజలు రైతులు ప్రజా ప్రతినిధులు అల్లం కొండ 68 చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏదైతే ఉందో దానికి మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి పేరు ప్రతిపాదించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గురుస్వామి,టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ రఫీ,లక్ష్మీనారాయణ,సురేష్ సుంకన్న పాల్గొన్నారు.

# హాస్టల్లో ఫుడ్ పాయిజన్.. 23 మంది విద్యార్థులు అస్వస్థత

**గురుకులంలో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు అవస్థలు**

**పాణ్యం జూలై 26 సూర్య న్యూస్:** మండలం పరిధిలోని నెరవాడ ఎస్టి బాలుర గిరిజన సంక్షేమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన కలకలం రేపింది.ఎస్టి బాలుర గిరిజన సంక్షేమ పాఠశాలలో 23 మంది విద్యార్థులు రాత్రి తిన్న భోజనం వికటించి,విరోచనాలు కావడంతో మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంకి విద్యార్థులను తరలించారు.గతంలో బనగానపల్లె రోడ్డులో ఉన్నటువంటి హాస్టల్లో ను నెరవాడకు తరలించడం జరిగినది. పాణ్యంలో ఉన్నటువంటి హాస్టల్ గత 35 సంవత్సరాల నుండి అక్కడే ఉండేది,డ్రైనేజీ సమస్య ఉండటం చేత ఐటీడీఏ పీఓ శివప్రసాద్ నెరవాడకు తరలించడం జరిగింది.కానీ ఇక్కడ త్రాగడానికి ఆర్వో ప్లాంట్ లేదు,225 మంది విద్యార్థులకు మూడు టాయిలెట్లు,మూడు బాత్రూంలు కలవు.అక్కడ విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు పాత బిల్డింగ్ లోనే ఉంటే బాగుంటదని విద్యార్థులందరూ ముక్తకంఠంతో చెబుతున్నారు.మొత్తం 23 మంది పిల్లలకు అస్వస్థత కలగగా, మధ్యాహ్నమే 20 మంది పిల్లలను డిశ్చార్జ్ చేశారు. జయరాజ్,సిద్దార్థ్,సాగర్ ముగ్గురు విద్యార్థులకు సెలైన్ బాటిల్ పెట్టి మెరుగైన వైద్యం అందిస్తున్నామని డాక్టర్ సునీల్ బాబు తెలిపారు.ఏఎస్పి మంద జావలి,ఎస్సీ ఎస్టీ సెల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పిడతల దానం,ఐటిడిఏ పిఓ శివప్రసాద్,డిఎంహెచ్వో వెంకటరమణ,డి సి హెచ్ ఓ లలిత,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్,సీఐ కిరణ్ కుమార్ రెడ్డి,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి విద్యార్థులను పరామర్శిం చడం జరిగింది. నెరవాడ గిరిజన పాఠశాలలో వారందరూ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, విద్యార్థులకు ధైర్యం చెప్పడం జరిగింది. గురుకుల పాఠశాలలో విద్యార్థులు త్రాగే మంచినీటిని శాంపిల్ సేకరించి టెస్టింగ్ ల్యాబ్ కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు విడుదల దానం మాట్లాడుతూ పై సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తాం అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.





ఆదివారం 27 జూలై, 2025

## ఘనంగా బిఎస్ కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు

**గుంతకల్లు జూలై 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంప్ కార్యాలయం నందు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బిఎస్. కృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా గుంతకల్లు పట్టణ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకులు పెంచలపాడు వెంకటేశ్వర్లు, మురళి లాలూ స్వామి , గోవిందు, యుగంధర్,కాంట్రాక్టర్ గోపాల్, కౌన్సిలర్ మేహ్రూ నిషా ,మద్దిలేటి,మస్తాన్, సుధా, ఆలూరు వీరేష్,వినోద్ కుమార్,రాము, అబ్బాస్,తదితరులు పాల్గొన్నారు.అలాగే అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జన్మదిన సందర్భంగా ఆయన వృద్ధుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.అనంతరం వృద్ధులకు స్వయంగా వడ్డించి అన్నదానం చేశారు. వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు.వారుకున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది.ప్రతి సంవత్సరం జన్మదిన సందర్భంగా అనురాగ వృద్ధాశ్రమ నందు ఉన్న వృద్ధులకు అన్నదానం చేస్తూ, ఉంటానని వారికి వస్తున్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుంటారని ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి తెలిపారు.

## మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయండి

### కౌతాళంలో గతంలో మూసివేయబడిన హాస్టల్ అప్ గ్రేడ్ చేసి మంత్రాలయంలో ఏర్పాటు చేయాలి


**మంత్రాలయం జూలై 26 సూర్య న్యూస్ :** మంత్రాలయంలో బాలికల బీసీ హాస్టల్ ఏర్పాటు చేయాలని డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ (డిబిసి డబ్ల్యూ ఓ) ప్రసన్నకు రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఖాజా కృష్ణ మాట్లాడుతూ దేశంలోనే అక్షరా స్యతలో రెండవ స్థానంలో ఉన్న నియోజకవర్గం మంత్రాలయం అని



అటువంటి మంత్రాలయంలో బాలికల కు హాస్టల్ లేకపోవడం సిగ్గుచేటనే వారు అన్నారు మంత్రాలయం మండలంలో మరియు నియోజకవర్గంలో బాలికల అక్షరాస్యతా శాతం పెరగాలన్న బాలికల బాల్య వివాహాలు ఆగాలన్న బాలికలు ఉన్నత చదువులు చదవాలన్న వలసలకు నిలయం అయినా మంత్రాలయంలో బాలికలకు వసతిగృహం ఏర్పాటు చేయాల్సిందేనని వారు అన్నారు గతంలో కౌతాళంలో మూసి వేయబడిన హాస్టల్ ను వేరే నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం తగదని దాన్ని అప్ గ్రేడ్ చేసి మంత్రాలయంలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ముఖ్యంగా నియోజకవర్గంలోనే నాలుగు మండలాల్లో తల్లిదండ్రులతో పాటు విద్యార్థులు వసతి సౌకర్యం లేకపోవడంతో మధ్యలోనే చదువు ఆపేసి తల్లిదండ్రులతో పాటు వలస వెళ్తున్నారని వారు అన్నారు ఇకనైనా అధికారులు నాయకులు స్పందించి మంత్రాలయంలో బాలికల ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మల్లికార్జున వీరేంద్ర నాయుడు రామకృష్ణ అల్లిపీరా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అన్నదానానికి రూ లక్ష విరాళం

**జగ్గయ్యపేట జూలై 26 సూర్య న్యూస్ :** మండలంలోని తిరుమలగిరి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకమునకు శనివారం ఖమ్మం జిల్లా మధిర మండలం దెందుకూరు వాస్తవ్యు లు అడ్డాడ ఆంజనేయులు నాగమణి దంపతులు ఒక లక్షా 116 రూపాయలు విరాళంగా అందజేశా రు. వారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు



నిర్వహించి శ్రీ స్వామివారి ప్రసాదములు శేష వస్త్రములు అందజేసారు.

## మానవ జీవితంలో ముఖ్యమైనది రక్త గ్రూప్ నిర్ధారణ

### :ఇంచార్జ్ ప్రిన్సిపల్ గణేష్

**పులివెందుల టౌన్ జూలై 26సూర్య న్యూస్ :** మానవ జీవితంలో రక్తగ్రూప్ నిర్ధారణ అతి ముఖ్యమైనది అని కళాశాల ఇన్ ఛార్జ్ ప్రిన్సిపల్ గణేష్ పేర్కొన్నారు. పులివెందుల



పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి మరియు ఎన్ ఎస్ ఎస్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రక్తగ్రూప్ నిర్ధారణ కార్యక్రమాన్ని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ గణేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లుప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం లో గాని, అత్యవసర శస్త్రచికిత్స, ప్రసవం లాంటి సమయాలలో రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలన్న లేదా ఏదైనా ప్రమాదాలలో అత్యవసరం లో రక్తం అవసరం అయినా ముందుగా రక్త గ్రూప్ తెలిసి ఉంటే ఆయా సమయాలలో ఉపయోగ పడుతుంది అని కావున ప్రతి ఒక్కరు రక్త గ్రూప్ నిర్ధారణ చేయించుకుని వీలైనంత వరకు ఏ సమయంలో అయినా సరే రక్తదానం చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆయన విద్యార్థుకు సూచించారు. రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసిన వారు బాకరాపురం పట్టణ ప్రాథమిక వైద్యాశాల, కోవరంగుంట పల్లి ప్రాథమిక వైద్యాశాల రామతులశమ్మ ఆసుపత్రి,బాలు క్లీనికల్ ల్యాబ్ ల ల్యాబ్ టెక్నీషియన్ లు సురేష్, శ్రావణి, జాన్, బలరాం, నరేష్ లు దాదాపు 360 మందికి రక్త గ్రూప్ నిర్ధారణ పరీక్షలు చేసి వారి వారి రక్తం గ్రూప్ వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ విజయ్ దివస్ సంస్మరణ దినోత్సవ వేడుకలు

**నంద్యాల టౌన్ జులై 26 సూర్య న్యూస్:** స్థానిక రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో కార్గిల్ విజయ దివస్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్ హాజరయ్యారు. ఎన్సిసి క్యాండిడేట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా యువత ఎక్కువగా ఉన్న దేశం భారతదేశం కాబట్టి విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని బాగా చదువుకొని సమాజానికి దేశానికి ఉపయోగపడాలని మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అంతర్జాతీయ కుట్రలో భాగంగా భారతదేశము ఎదగకుండా అనేకమైనటువంటి శక్తులు పనిచేస్తున్నాయని మనం ఎంతో అప్రమత్తంగా ఉండాలి. విద్యార్థులు క్రమశిక్షణతో నైతిక విలువలతో మెలగాలి.దేశ రక్షణలో సైనికుడు చేస్తున్న త్యాగాలను గుర్తించాలి. ఎంతోమంది సైనికులు దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారు ఇలాంటి కార్యక్రమాలు జరుపుతున్నప్పుడు విద్యార్థుల ఆ విషయాలను మళ్ళీ ఒకసారి గుర్తుకు చేసుకోవాలి నాయకులుగా ఎదగడానికి ప్రయత్నం చేయాలి. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇండియా గేట్ వద్ద కార్గిల్ విజయ దివస్ విజయానికి గుర్తుగా అమరవీరులు త్యాగానికి ప్రతిఫలంగా ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద దేశ ప్రధాని అమరవీరుల సైనికులకు నివాళు లర్పిస్తారు.ముఖ్యంగా ఎన్సిసి క్యాండిడేట్స్ దీని నుండి ప్రేరణ పొంది ప్రతి పౌరుడు సైన్యంలో చేరి దేశానికి సేవ చేసే సంకల్పాన్ని కలిగి ఉండాలని అన్నారు.కళాశాల డైరెక్టర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ కార్గిల్ బిజయ్ దివస్ ప్రతి





సంవత్సరం జూలై 26న నిర్వహించబడుతుంది. 1999 జులై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైనికులను మరియు ఉగ్రవాదులను కార్గిల్ ప్రాంతం నుండి విజయవంతంగా వెనక్కి తిప్పిన ఘనతకు గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారు. ఈ యుద్ధంలో ఒపరేషన్ విజయ్" పేరుతో భారత సైన్యం గొప్ప ధైర్యం, త్యాగం చూపింది. అనేక మంది జవాన్లు తమ ప్రాణాలు అర్పించి దేశాన్ని రక్షించారు.వీర జవాన్ల త్యాగాన్ని స్మరించుకునే రోజు మాత్రమే కాకుండా, దేశభక్తిని మిళితం చేసుకునే ప్రత్యేకమైన దినోత్సవఓ మీకు కార్గిల్ బిజయ్ దివస్ శుభాకాంక్షలు దేశాన్ని రక్షించడానికి ప్రాణాలు అర్పించిన వీరులకు మన హృదయపూర్వక వందనాలు అర్పించాలి వీరుల త్యాగం వందల సంవత్సరాల వరకు దేశం గర్వించేది. కార్గిల్ బిజయ్ దివస్ సందర్భంగా వీరులకు నివాళి అర్పిద్దాం కార్గిల్ విజయం జవాన్ల ధైర్యానికి, దేశ భక్తికి అద్దం. వారి సాహసానికి శత కోటి వందనాలు ఒక సైనికుడి త్యాగమే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది.కార్గిల్ వీరులకునమస్సులుకార్యక్రమంలో ముఖ్య అతిథి షేక్ ఇస్మాయిల్ ను మెమొంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎన్సిసి క్యాండెట్స్ మాట్లాడిన ప్రసంగాలు అందరిని ఆకట్టుకున్నాయి.సభా కార్యక్రమం అనంతరం నంద్యాల పట్టణంలో రామకృష్ణ పీజీ కాలేజీ స్టేట్ బ్యాంక్ కాలనీ నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ఎన్సిసి వికెడేట్స్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎన్సిసి క్యాడేట్స్ దేశభక్తి ఉట్టిపడేలా నినాదాలు చేస్తూ ఎంతో విజయవంతంగా ర్యాలీనీ కొనసాగించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్లు లెఫ్టెంట్ కమల్ ఖాన్, కేర్ టేకర్ ఆఫీసర్ లక్ష్మీ దుర్గ, డాక్టర్ లలితా సరస్వతి కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఎన్సీసీ క్యాడేట్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాబుతోనే స్వర్ణాంధ్ర

### ప్రజాదారణ పొందుతున్న ప్రభుత్వ సంక్షేమాలు

### మండల క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివ కుమార్

**చిన్నగొట్టిగల్లు జూలై 26 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా ప్రగతిని సాధిస్తున్నదని చిన్న గొట్టిగల్లు మండలం క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ కూటమి శ్రేణులుతో కలిసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో తొలి



అడుగు కార్యక్రమాన్ని చిన్నగొట్టిగల్లు పంచాయతీలో బొల్లినేని వారి పల్లి, లంకిపల్లి వారి పల్లిలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలుతో ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధిని సాధిస్తున్నదని అన్నారు. మాజీ జెడ్పిటిసి శోభ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తున్నదని అన్నారు. భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు నాయుడు ఒక భరోసాగా నిలిచారని, కూటమి ప్రభుత్వంలోనే యువతకు ఉద్యోగ అవకాశాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు, మహిళలకు భద్రత కలుగుతున్నదని అన్నారు. అనంతరం ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వంలో ఇంటింటి కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగరాజా జాడ ఎక్కడ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అగ్రహారం వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీకి అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల క్లస్టర్ ఇంచార్జికి తెలియజేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రకాష్ నాయుడు పురుషోత్తమ నాయుడు మోహన రెడ్డి శ్రీరాములు నాయుడు, చిట్టిబాబు నాయుడు, పాల వెంకటరమణ, రెడ్డి వెంకటరమణ,మ వెంకీ, మల్లీ జయచంద్ర నాయుడు రఫీ, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శించుకున్న డీఎస్పీ


**మంత్రాలయం జూలై 26 సూర్య న్యూస్ :** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకునేందుకు ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్ర బాబు కుటుంబ సమేతంగా విచ్చేశారు . వారికి శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. వారు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ దేవికి విశేష కుంకుమార్చన



నిర్వహించి, మంగళహారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. బదిలీపై కర్నూలు కు వెళుతున్న నేపథ్యంలో పీఠాధిపతి ఆశీర్వాదం తీసుకున్నారు. వీరి వెంట మంత్రాలయం ఎస్సై శివాంజల్, ప్రోటోకాల్ కానిస్టేబుల్ రంగస్వామి, ఏ ఆర్ కానిస్టేబుల్ లో ఉన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను జయప్రదం చేయండి

**హొళగుంద జూలై 26 సూర్య న్యూస్:** ఈనెల 29వ తేదీన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పర్యటనను జయప్రదం చేయాలని మండల భారతీయ జనతా పార్టీ సమాఖ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న కీల్లకట్ట వద్ద గల ఉరవకొండ మఠంలో ఆ పార్టీ మండల అధ్యక్షురాలు ఈ.సుధా ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన



భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్.మాధవ్ మొట్టమొదటిసారిగా రాష్ట్ర పర్యటన చేపడుతున్న సందర్భంగా ఆయన పర్యటనలు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు శక్తి కేంద్ర ఇన్చార్జీలు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలతో పాటు రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మెంబర్ చిదానంద, మాజీ మండల అధ్యక్షుడు ప్రసాద్, జనరల్ సెక్రటరీ మహేష్, ఉరిగన్న సీనియర్ నాయకులు జక్కన్నాచారి, కాశీ విశ్వనాథ్ గౌడ్,శివరాజ్,బసవ,మల్లి, ప్రేమవర్ధన్ రెడ్డి,బెనకప్ప, రామానుజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి రాజా తదితరు బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### కె ఎమ్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో,

## వృద్ధులకు రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ

**నాయుడుపేట జూలై 16 సూర్య న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు, కె ఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్ అధినేత కలికి మాధవరెడ్డి జన్మదినం సందర్భంగా



శనివారం కెఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలోని వృద్ధాశ్రమం,ప్రభుత్వాసుపత్రి లలో పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. కాగా నేటి సాయంత్రం 6 గంటలకు పట్టణ సమీపంలోని కె ఎం ఆర్ కన్వెన్షన్ సెంటర్లో కలికి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించనున్నారు.ఈ నేపద్యంలో ఆయన కుమారుడు కలికి సుదీప్ రెడ్డి ఆధ్వర్యంలో కెఎంఆర్ జన్మదిన వేడుకలకు భారీగా ఏర్పాటు చేస్తున్నారు.ఈ వేడుకల్లో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తోపాటు పలువురు వైసిపి నాయకులు,పట్టణ ప్రముఖులు వ్యాపారులు పాల్గొని కెఎంఆర్ ను ఆశీర్వదించనున్నారు.

## నాసి రకం తిను బండారాల అమ్మకం-ఆహార భద్రతా చట్టం నిర్వీర్యం..!

**ఎన్టీఆర్ బ్యూరో జూలై26 సూర్యన్యూస్:** జిల్లా లోని ఇబ్రహీంపట్నం, కొండపల్లి,మైలవరం జగ్గయ్యపేట నందిగామ పరిధిలోని రెస్టారెంట్ లో ఫ్రిడ్జ్ లో దాచి ఉంచిన ఆహార పదార్థాలు ఇస్తున్నారని,ఆహార పదార్థాలు తయారీలో ప్రమాణాలు పాటించడం లేదని ,మార్కెట్లో కాలం చెల్లిన నిత్య సరుకులు అమ్మకాలు చేస్తున్నట్టు ఫిర్యాదులు వెలుగులోకి వస్తున్నాయి. మార్కెట్లో అందించే పెరుగు,రెడీమేడ్ బ్రెడ్ ,చపాతి, పరోటా పిండి పదార్థాలు రోజులు తరబడి ఉంచటంతో ఎక్స్పైరీ అయినా తరువాత కూడా అమ్మకాలు చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి. ఆహార భద్రత అంశాలపై సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఆ శాఖ అధికారులలో చలనం లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. మున్సిపాలిటీ పరిధిలో మినరల్ వాటర్ ప్లాంట్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాటర్ ప్లాంట్లపై కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు నిఘా కొరవడినట్లు ఆరోపణలు ఉన్నాయి.త్రాగునీరు,తినే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు



లోపిస్తే ఎలాంటి దుష్ఫలితాలు తల ఎత్తుతాయని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ప్రజా ఆరోగ్యం పై నీలి నీడలో కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు కనుచూపు మేర కనిపించకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.మామూళ్ల మత్తులో ఆయా శాఖల అధికారులు జోగుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చినప్పటికీ కనీసం దాడులు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి? మార్కెట్ రెస్టారెంట్లలో హెూటల్స్ నుండి ముడుపులు అందుతున్నాయని అందులో భాగంగానే ప్రజా ఫిర్యాదులు పేపర్ కథనాలకు స్పందన కరువైందని తెలుస్తుంది. ప్రజా ఆరోగ్యానికి సంబంధించి న అంశాలలో అధికారుల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం తగదని వాదనలు వినిపిస్తున్నాయి రెస్టారెంట్లు హెూటల్స్ మినరల్ వాటర్ ప్లాంట్ లు ప్రజా ఆరోగ్యం పై సంబంధించిన సంస్థలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించి ప్రజలకు ఆహార భద్రతపై భరోసా కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# నానో ఎరువులను వాడండి
# భూములను సారవంతంగా ఉంచండి

**మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

**హొళగుంద జూలై 26 సూర్య న్యూస్:** మండలంలోని రైతులు జ్ఞానో ఎరువులను వాడి భూములను సారవంతంగా ఉంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ నానో ఎరువుల వినియోగం ద్వారా ముందు తరాలకు సారవంతమైన భూములను అందించవచ్చని అన్నారు. దేశ ఆహార భద్రతతో పాటు ఆశించిన స్థాయిలో దిగుబడులు సాధించేందుకు నానో ఎరువుల వినియోగం ఒకటే ప్రత్యామ్నాయ పద్ధతి అని తెలిపారు. కావున రైతులు యూరియాను అధికంగా వాడరాదని యురియా వాడకంపై కూడా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. యూరియాపై కూడా ఉన్నతాధికారులకు ఇండెంట్ పంపామని, త్వరలోనే యూరియా వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఎంపీఈఓ నరసింహులు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.



# చెట్లు పర్యావరణ ప్రగతికి మెట్లు

**ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**


**వేంపల్లె జూలై 26సూర్య న్యూస్ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఇడుపులపాయ ట్రిబుల్ ఐటీ జాతీయ సేవా సామాజిక సంస్థ 6 వ విభాగం నిర్వహణ అధికారి డా. డి కోనప్ప ఆధ్వర్యంలో శనివారం ట్రిపుల్ ఐటీ లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా ట్రిబుల్ ఐటీ లోని గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలే ఆధారమని, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు పచ్చదనం అత్యవసరమన్నారు. అదేవిదంగా ప్రతి విద్యార్థి ట్రిబుల్ ఐటీ చేరిన మొదటి సంవత్సరమే ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్క నాటాలని, నాటిన మొక్కకి విద్యాలయంలో ఉన్నంత వరకు నీరు పోసి పెంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి డాక్టర్ పెనుకొండ రవికుమార్ , విద్యాధికారి రమేష్ కైలాస్, క్యాంపస్ నిర్వహణ అధికారి పవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# టిడిపి లో రమేష్ కు సముచిత స్థానం కల్పిస్తాం

**ఆర్టీసీ రీజినల్ చైర్మెన్ ఆలూరు టిడిపి అబ్జర్వర్ పూల నాగరాజు**

**ఆలూరు (రూరల్) జూలై 26 సూర్య న్యూస్:** టిడిపి లో కామినేహల్ రమేష్ చౌదరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆలూరు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులు,ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ పూల నాగరాజు అన్నారు. శుక్రవారం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కామినేహల్ రమేష్ తో ప్రత్యేకంగా చర్చించారు. గ్రామ స్థాయిలో పార్టీ ను మరింతగా బలోపేతం చేయాలని సూచించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచారం చేసి ప్రజలకు అందేలా చూడాలన్నారు, సుపరిపాలన లో తొలి అడుగు ప్రోగ్రామ్ ను నెలాఖరులోగా నిర్దేశించిన లక్ష్యాలను ప్రతి బూత్ కమిటీ సభ్యులు చేసుకోవాలన్నారు. నాయకుల పని తీరు ఆధారంగా నామినేట్ పదవుల్లో అవకాశం జరుగుతుందన్నారు ఆయన వెంట సీనియర్ నాయకులు కృష్ణం నాయుడు ఉన్నారు.



# తరగతి గదిలో బోధనభ్యసన సామగ్రి
# ఎంతో ఉపయోగకరం

**బలిజిపేట ఎంఈఓ 1 సామల సింహాచలం**

**పార్వతీపురం జూలై 26 సూర్య న్యూస్ :** తరగతి గదిలో బోధనాభ్యసన సామగ్రి ఉపయోగించి బోధన చేయటం వలన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. శనివారం ఆయన బలిజిపేట మోడల్ ప్రైమరీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో ఉపాధ్యాయులు తయారుచేసి ప్రదర్శించిన బోధనా అభ్యసన సామగ్రిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠ్యాంశాల బోధనలో ఉపాధ్యాయులందరూ నూతన బోధనా విధానాలను అమలు చేయాలన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నందున పిల్లలకు అత్యుత్తమ స్థాయిలో బోధించి, విద్యార్థులలో తరగతికి తగిన విద్యా అభ్యసన సామర్థ్యాలను కల్పించాలన్నారు. ఇటీవల కాలంలో విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం పాఠశాలల్లో అకడమిక్ విషయాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని,విద్యార్థుల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని,ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎం సాంబమూర్తి,ఎస్ శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో
# నిత్యావసర వస్తువుల కిట్ పంపిణీ

**తాళ్ళపూడి జూలై 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గోపాలపురం వేళ్ళ చింతల గూడెం లో ఇంటి పై కప్పులు కోల్పోయిన మరియు ఇల్లు పడిపోయిన కుటుంబాలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం వారి ఆధ్వర్యం లో 35 మంది కి 21000 విలువ చేసే నిత్యావసర వస్తువుల కిట్ అందించుట జరిగినది. మరియు 35 కుటుంబాలకు బోజన సదుపాయం నిన్న మరియు ఈ రోజు అందించుట జరిగినదని జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ జోడాల అన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు పాల్గొని ఎం.ఎల్.ఏ మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా కిట్ లను అందించుట జరిగినది అని అన్నారు. ఈ సందర్భంగా భోజనం వడ్డించే సమయం లో మాజీ హోం మినిస్టర్ తానేటి వనిత పాల్గొన్నారు అని అన్నారు. ఈ సందర్భంగా ఆపదలో, కష్టాలలో ఉన్న ప్రతీ ఒక్కరు మానవతా సంస్థ ను కాంటాక్ట్ చేస్తే వారికి సాయం, సహాయం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కృపా, కృష్ణా రెడ్డి , జడ జోగేంద్ర, నెల్లి చంద్రశేఖర్, హేమంత్, మానవతా సభ్యులు కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గోమంగి ప్రత్యేక మండలానికి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి

**మండలాలకై ప్రభుత్వం జీవో 1378 ను విడుదల ...టిడిపి డివిజన్ నాయకులు పాంగి, పాండురంగ స్వామి**

**పాడేరు జూలై 26:సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలో జిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు దారేలా సర్పంచ్, మాట్లాడుతూ... ప్రత్యేక మండలాలకై కూటమి ప్రభుత్వం ఈ నెల 22 నా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి జీవో నెంబర్1378 ను ప్రభుత్వం విడుదల చేసిందని పెదబయలు మండలం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటు చేయాలని గతం నుండి డిమాండ్ ఉన్నప్పటికీ నేడు కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక మండలాలు ఏర్పాటుకు ప్రభుత్వం జీవో జారీ చేయడం ఎంతో సంతోషకరమని అయితే ప్రభుత్వం గోమంగి ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని అనేక ఏళ్ల నుండి గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ గతంలో గత వైసిపి ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వంలో ప్రజల కోరిక తీర్చేందుకే ప్రభుత్వం జీవో జారీ చేసిందని ఆ దిశగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవలసిన బాధ్యత అధికారుల మీద ఉందని ప్రత్యేక మండల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీ వేసి ఉందని, గోమంగి ప్రత్యేక మండలానికి ఏ పంచాయితీలు గోమంగి మండల పరిధిలో వస్తుందో పంచాయతీ ప్రజల అభిప్రాయ సేకరణలు భౌగోళికంగా ఏది ఏ ఏ పంచాయతీలూ చేర్చాలో ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు మాత్రమే ఒక నిర్ణయం తీసుకొని కమిటీ వారికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని ఆంధ్ర, తెలంగాణ విభజన తరువాత గత ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ కనీసం గత వైసిపి ప్రభుత్వం కనీసం ముందుకు వేయలేదని కూటమి ప్రజా ప్రభుత్వ పాలనలో ప్రజా అభీష్టం మేరకు గోమంగి ప్రత్యేక మండలం ఏర్పాటు ఖాయమని ఆశ భావాన్ని టిడిపి డివిజన్ నాయకులు దారెల సర్పంచ్ పాండురంగ స్వామి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కజ్జా అచ్చిబాబు తాంగుల, మహేష్ జంపారంగి తిరుపతి కొర్ర, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



## వృషభాచలేశ్వర స్వామి ని దర్శించుకున్న
# సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు

**వేంపల్లె జూలై 26సూర్య న్యూస్ :** శ్రావణ మాసం సందర్భంగా వేంపల్లె పట్టణంలోని పాపాఘ్ని నది ఆవతల ఎద్దుల కొండ పైన ఉన్న వృషభాచలేశ్వర స్వామి ని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆలయ అభివృద్ధి కోసం వృషభాచలేశ్వర స్వామికి మరియు 5 శ్రావణ శనివారాలకు స్వామి అమ్మవార్ల పూల అలంకరణల కోసం 90 వేలు వితరణగా సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు అందజేశారు.



## మంత్రాలయంలో తుంగభద్ర నదీ తీరాన్ని
# పరిశీలించిన ఎమ్మార్వో

**మంత్రాలయం జూలై 26 సూర్య న్యూస్ :** మంత్రాలయంలో ప్రవహిస్తున్న తుంగభద్ర నదీ తీరాన్ని ఆర్ఐ జనార్దన్ స్వామితో కలిసి ఎమ్మార్వో రమాదేవి పరిశీలించారు. ఎగువన కర్ణాటక హొస్పేట్ డ్యాం నుంచి నీటిని విడుదల చేసిన నేపథ్యంలో వారు పరిశీలించారు. రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులెవరూ నదిలోకి దిగి స్నానం చేయకూడదని, శ్రీ మఠం వారు ఏర్పాటు చేసిన షవర్ల దగ్గరే స్నానాలు చేయాలని భక్తులకు సూచించారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# పంటల యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**జగ్గయ్యపేట జూలై26 సూర్య న్యూస్:** మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధనా స్థానం (కేవీకే)మరియు వ్యవసాయశాఖ,ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో జులై నెల శిక్షణ మరియు సందర్శన కార్యక్రమాన్ని శనివారం కేవీకే ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ కృష్ణంరాజు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ప్రత్తి, మిరప, వరి,ఆపరాల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, భుసారాపరీక్షల ఆధారిత ఎరువుల వాడకం, ప్రకృతి వ్యవసాయం, చీడ మరియు పీడల యాజమాన్యం తదితర అంశాలపై చర్చించారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 లక్ష్యాలను సాధించటానికి మార్గదర్శకాలను అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా బి వెంకటేశ్వర్లు నీటి యాజమాన్యం గురించి అధికారులకు వివరించారు.




# బాబు మహిళా పథకాలన్నీ...మణి మాణిక్యాలే

**: మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ**

**ఇంటింటా ప్రచారంలో చిట్టెమ్మ పలువురు మహిళలతో మాటామంతి**

**చిన్నగొట్టిగల్లు జూలై 26 సూర్య న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ వెలకట్టలేని అమూల్యమైన మాణిక్యాలు వంటి బంగారు ఆభరణాతో సమానమని తెలగుదేశం పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఏడాది సూపరిపాలనలో భాగంగా శనివారం భాకారపేట పంచాయతీ లో తెలుగు మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం లు సంయుక్తంగా ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా చిట్టెమ్మ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా.. సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెనక్కు తగ్గడం లేదన్నారు. ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు, ఎవరెవరికి ఏ ఏ పథకాలు అందుతున్నాయన్నది వివరించారు. చాలా చోట్ల సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు గా కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో ప్రతి కుటుంబం,బంగారు కుటుంబంగా ఆర్థికాభివృద్ధిని సాధిస్తున్నదన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని చిన్నగొట్టిగల్లు మండలంలో శాశ్వత అభివృద్ధికి శ్రీకారం చుట్టడంతో పల్లెసీమలన్ని ప్రగతిని సాధిస్తున్నాయన్నారు. అనంతరం ప్రచార కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.



# ప్రతి ఒక్క విద్యార్థి ప్రతిభను కనబరచాలి

**సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య**

**పెడన జులై 26సూర్య న్యూస్:** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువులో ప్రతిభను కనబరచాలని సీనియర్ సివిల్ జడ్జి కెవి రామకృష్ణయ్య ఉద్బోధించారు. ప్రస్తుతం సమాజంలో బానిసలు అవుతున్న యువతులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. పట్టణంలోని బ్రహ్మపురం బిసి గురుకుల వసతి గృహంలో బిసి కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ.. చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు, పాఠశాలలు కళాశాలలతో పాటు ప్రభుత్వ కళాశాలలో కూడా పోటీపడుతున్నాయని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకూడదని ఆయన పేర్కొన్నారు. అనంతరం వసతిగృహన్ని పరిశీలించి కాస్మోటిక్స్, ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చీలి ముసలయ్య, జి శ్రీనివాస్, ట్రైనీ ఎస్సై నాగరాజు, ఆయా వసతి గృహాల వార్డెన్లు, సిహెచ్ రవి కిషోర్, జి ప్రభాకర్, బి మేరీ శోభలత, తదితరులు పాల్గొన్నారు.



# చిప్పగిరిలో మండలంలో టిడిపి బైక్ ర్యాలీ

**బలహీన వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి ధ్యేయం ...ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు , మీనాక్షి నాయుడు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జులై 26 సూర్య న్యూస్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా లోని మండల కేంద్రమైన చిప్పగిరిలో నేమకల్లు బస్టాండు నుండి, చిప్పగిరి మీదుగా బంటనహళ్ వరకు టిడిపి మాజీ జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏరూరు మీనాక్షినాయుడు, మండల కన్వీనర్ నేమకల్లు లాయర్ షేక్షావలి, ఆధ్వర్యంలో దాదాపు 300 మంది బైకులతో పెద్ద ఎత్తున శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు, పూల నాగరాజు , టిడిపి మాజీ జెడ్పిటిసి ల సంఘం జిల్లా అధ్యక్షుడుఏరూరు మీనాక్షినాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంతో గ్రామాల్లోకి ప్రజల వద్దకు ప్రజల ఇంటి ముందుకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వివరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా ఏ ఇంటికి వెళ్లిన తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ముఖ్యమంత్రి డబ్బులు జమ చేసి బడుగు బలహీన పేద విద్యార్థుల చదువులకు చేయూతని అందించాలని ఆ కుటుంబ తల్లులు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆనందం వెలుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్, ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు ఒకటిగా అమలు చేస్తున్నాడని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో టిడిపి నాయకుల మధ్య ఒకరికొకరు విభేదాలు మానే ఐకమత్యంతో పార్టీ ప్రయోజనాల కోసం పార్టీ కోసం పనిచేయాలని సూచిస్తున్నట్లు తెలియజేశారు. కుందన్ గుర్తి సర్పంచ్ పురుషోత్తం, పంటన హాల్ సర్పంచ్ సుశీలమ్మ, ఏరూరు సీనియర్ నాయకులు హరి,బిల్డోన మాజీ వైస్ఎంపీపీ వెంకటేశులు, టిడిపి సీనియర్ నాయకులు మిరపకాయల చంద్ర, నేమకళ్ళు మాజీ ఎంపీపీ మరిది పాముల సన్నప్ప, నంచర్ల శివలింగ, తోపాటు కూటమి నాయకులు ఆరుసార్ల గోపాల్, చిరంజీవి, తదితరుల ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ కు, ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు,మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు,జనార్దన్ స్వామి, బోగేష్ స్వామితిమ్మాపురం కండక్టర్ హుసేని, ఉమాపతి, బంటనహళ్ గోపాల్, కొనంకి సతీష్, నీటి సంఘం అధ్యక్షులు ధనంజయ, రామదుర్గం దిగ్గయ్య, భూపాల్, హేమాంజనేయులు, శ్రీనివాసులు, సంఘాల భాస్కర్, దౌల్తాపురం హరినాథ్, మాజీ ఎంపీటీసీ నరసింహులు, శివన్న, తోపాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





సూర్య
ఆదివారం 27 జూలై, 2025

## వైసీపీ విస్తృతస్థాయి సమావేశంను...
# విజయవంతం చేయాలి.శివారెడ్డి గౌడ్

**నందవరం జులై 26 సూర్య న్యూస్ :** నందవరంలో నేడు జరిగే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంను విజయవంతం చేయాలని , వైసిపి మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్ అన్నారు. శనివారంఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో నందవరం మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డిఅధ్యక్షతన నందవరం మండల కేంద్రంలోని సినిమా థియేటర్ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని,కావున ఈ సమావేశం నకు నందవరం మండల ఎంపీపీ,జెడ్పీటిసి,వైస్ ఎంపీపీలు,కో ఆప్షన్ మెంబర్లు,ఎంపీటీసీలు,సర్పంచులు నందవరం మండల పరిధిలోని రాష్ట్ర కమిటీ సభ్యులు,జిల్లా కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు, ప్రతి గ్రామపంచాయితీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై ఈ సమావేశం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో వైసీపీ ముగతి సర్పంచ్ విరుపాక్షి రెడ్డి, వైసీపీ నాయకులు చాంద్ బాషా, యల్లా గౌడ్, మీసాల సంపత్ గౌడ్,కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెయ్యి మందికి నూతన రేషన్ కార్డులు

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు

రాబోయే వరదలకు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వైద్య శాఖ వారు అందుబాటులో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు జులై 26 సూర్య న్యూస్ :** సుమారు వెయ్యి మందికి మండలంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. శనివారం ఈ మేరకు బూర్గంపాడులో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాల వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన సుమారు వెయ్యి మందికి కొత్త రేషన్ కార్డులతో పాటు29మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ సంబంధించిన చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం రాబోయే వరదలకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వైద్య సిబ్బంది, అధికారులు సెలవులు పెట్టకుండా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ నియోజకవర్గానికి భారీగా నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని, అలాగే ఇందిరా మీ ఇల్లు రాని వారికి కూడా రాబోయే రోజుల్లో అర్హత పరిశీలించి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు తన కోటాలో అందజేస్తానని ఎమ్మెల్యే హామీనిచ్చారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన...
# జనసేన రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి

**తూర్పుగోదావరి /రాజానగరం జూలై 26సూర్య న్యూస్:** మండల పరిధిలోని పుణ్యక్షేత్రం గ్రామానికి చెందిన జనసేన పార్టీ 2వ వార్డు సభ్యురాలు చిక్కిరెడ్డి సయ్యమ్మ చిన్న కోడలు





చిక్కిరెడ్డి నాగదుర్గ మరియు ప్రగాఢరెడ్డి వీరగన్నెమ్మ ఇటీవల స్వర్గస్థులైన నేపథ్యంలో జనసేన రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి బాధిత కుటుంబాలను పరామర్శించారు.ఆమె శనివారం బాధితుల నివాసానికి వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించిఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూవారి కుటుంబ సభ్యుల బాధను మేము గుండెతో అనుభవిస్తున్నాం. పార్టీ తరపున సంపూర్ణ సానుభూతి తెలియజేస్తున్నాం. పార్టీ ఎల్లప్పుడూ బాధితుల వెంట నిలుస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవానీ చారిటబుల్ ట్రస్టు బీసీటీ నిధులు
# సుమారు రూ.9 లక్షలతో నిర్మాణం

శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం జులై 26సూర్య న్యూస్:** భవానీ చారిటబుల్ ట్రస్టు (బీసీటీ) నిధులు సుమారు రూ. 9 లక్షలతో నిర్మించనున్న పార్కు పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక 43, 44 డివిజన్లకు సరిహద్దు ప్రాంతం మల్లికార్జున నగర్‌లో ఈ పార్కును ఏర్పాటు చేయనున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపయోగంగా ఉన్న నగర పాలక సంస్థకు చెందిన స్థలంలో స్థానిక ప్రజల కోసం ఈ పార్కు నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. గతంలో ఈ డివిజన్లకు పర్యటనకు వచ్చిన నేపథ్యంలో స్థానిక మహిళలు, పిల్లలు తమకు పార్కు కావాలని విన్నవించారి, వారి కోరిక మేరకు మహిళలకు, పిల్లలకు ఉపయోగపడేలా పార్కును నిర్మించనున్నట్టు తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలోని అన్ని పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు తరపున విద్య, వైద్య పరంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. నగరంలోని సంపన్నులు ముందుకు వచ్చిన సమాజ సేవ చేసి వారి దాతృత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. తన స్నేహితుడి సహకారంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఒక్కొక్కటి సుమారు రూ. 5 లక్షలు విలువ చేసే 6 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మల్లికార్జున నగర్‌లో పార్కు నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం అయిన తరువాత దానిని నగర పాలక సంస్థకు అప్పగిస్తామన్నారు. పి4లో భాగంగా బంగారు కుటుంబాలను మార్గ దర్శకులు దత్తత తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 250 కుటుంబాలను దత్తత తీసుకున్నారని, అవకాశం మేరకు నగరంలోని పలు బంగారు కుటుంబాలను తాను కూడా దత్తత తీసుకోనున్నట్టు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రకటించారు. టీడీపీ నాయకులు కాశి నవీన్ కుమార్, వర్రే శ్రీనివాస్, రెడ్డి మణేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్, జవ్వాది మురళి, పాలవలస వీర భద్రం, బుడ్డిగ రవి, మళ్ల వెంకట రాజు, వంజరపు శంకర్, బ్రహ్మాజీ, సంసాని ప్రసాద్, నిమిష కవి, గుదే రఘు నరేష్, కె వి శ్రీను, తుళ్లి పద్మ, శివారెడ్డి, చాపల చిన్న రాజు, అస్లాం, ఆదారిలక్ష్మి నారాయణ, దుద్దేటి నాగేంద్ర, మదినా సాహెబ్, వానపల్లి శ్రీను తదితరులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెంట ఉన్నారు.



# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అంజిబాబు

**ఆలూరు జూలై 26 సూర్య న్యూస్ :** విద్యుత్ సంస్కరణ లో భాగంగా ఆదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అంజిబాబు అన్నారు, శనివారం సిపిఎం కార్యాలయం నందు ఆలూరు ప్రాంతీయ కమిటీ సమావేశం కె.పి నారాయణస్వామి అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలో భాగంగా ప్రజలపై భారాలు వేస్తుందని వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల పై కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అనే విధంగా ప్రజలపై భారాలు వేయడానికి ప్రయత్నిస్తే అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు లోకేష్ స్మార్ట్ మీటర్లు పగలగొట్టండి మేం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తాం అని చెప్పిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి స్మార్ట్ మీటర్లను అమలు చేయడం ప్రజలను వంచించడమేనని ఆయన అన్నారు స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జూలై 20 నుంచి ప్రజా క్షేత్రంలోకి వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తూ సంతకాల సేకరణ చేస్తున్నామని ఆగస్టు 4వ తేదీన వామపక్ష ప్రజా తంత్ర శక్తులను కూడగట్టి సబ్ స్టేషన్ ల ముందు జరగబోయే ధర్నాలలో పెద్ద ఎత్తున విద్యుత్ వినియోగదారులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి హనుమంతు నాయకులు కృష్ణ, వెంకటేశ్వర్లు, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.




## అనుమతులు లేని బెల్టు షాపులు
# నాటు సారా పై నిఘా పెట్టండి

ఎక్సైజ్ అధికారులకు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదేశాలు

పాఠశాల ఆవరణలో మద్యం విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోండి

**కోనసీమ బ్యూరో జూలై 26 సూర్య న్యూస్:** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మద్యం విక్రయాలపై పటిష్ట నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుతం ఆరు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో 146 మద్యం షాపులు, 10 బార్లు, అలాగే ఒక టూరిజం రెస్టారెంట్ బార్ లెగల్‌గా అనుమతి పొందినవిగా ఉన్నాయి. లైసెన్సు పొందిన దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు జరగాలి అని స్పష్టం చేసిన కలెక్టర్, బెల్టు షాపులకు తావు లేకుండా ఎక్సైజ్ శాఖ పటిష్ట పర్యవేక్షణను కొనసాగించాలని ఆదేశించారు. అక్రమ మద్యం ఉత్పత్తి, రవాణా, విక్రయాలను నియంత్రించడంలో ఎక్సైజ్ సిబ్బంది నిఖిలమైన దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అంతేకాదు, జిల్లాలో నాటు సారా తయారీదారులపై ప్రత్యేక నిఘా పెట్టి, నియంత్రణ చర్యలు బలోపేతం చేయాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.పన్నుల వసూలుతో పాటు కల్తీ మద్యం నిర్మూలన, అక్రమ మద్యం రవాణా పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు వంటి సున్నిత ప్రాంతాలకు సమీపంలో మద్యం దుకాణాల స్థాపన నిషేధంపై ప్రామాణిక నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.



## చెరువు కట్ట సమస్యను అధికారులకు వివరించిన
# జనసేన నాయకులు

**దేవనకొండ జూలై 26 సూర్య న్యూస్:** పట్టణ శివారులోని చెరువు కట్ట పైన కల్వర్టు లేకపోవడంతో చెరువు నిండినప్పుడు, చిన్నపాటి వర్షానికి ప్రధాన రహదారిపైకి నీరు



చేరడంతో రహదారి పైన పాచి ఏర్పడం జరుగుతుంది.ద్విచక్ర వాహనాలు, మరియు ఇతర వాహనదారులు చాలా ఇబ్బంది కి గురవుతున్నారు.అలాగే ఎలాంటి ప్రమాదాలు జరకముందే సమస్యను పరిష్కారం చేయవలసిందిగా జనసేన నాయకులు రిటైర్డ్ హెడ్మాస్టర్ ఉచిరప్ప, మాజీ సైనికుడు రామాంజనేయులు, ఆర్ట్స్ రాజు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు డిఈ కి చెరువు కట్ట సమస్యను వివరించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల స్మశాన వాటికకు దారేది

**చిలమత్తూరు (రూరల్) జులై 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయితీ,కొర్లకుంట ఎస్సీ కాలనీ నందు లక్ష్మమ్మ అనే వృద్ధురాలు మరణించింది ఆమె మృతదేహాన్ని స్మశాన వాటికకు తీసుకువెళ్లడానికి నానా అవస్థలు పడుతూ కాలనీవాసులు స్మశాన వాటికకు చేరుకోవడంలో చాలా ఇబ్బందులకు గురిఅవ్వాల్సి వస్తుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నోసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోవడం చాలా దురదృష్టం అని కాలనీవాసులు తెలిపారు దళితులను వారి సమస్యలను పట్టించుకోకుండా ఇలా నాయకులు దళితులను ఓట్ల కోసం మాత్రమే వాడుకుంటారు తప్ప దళితుల అవసరాలను తీర్చడానికి మాత్రం కాదు అని కోర్లకుంట కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కోర్లకుంట కాలనీ వాసులు నరసింహమూర్తి, రమాదేవి, తిమ్మప్ప ,రామకృష్ణ, గోపాల్, వేణు, జగన్నాథ్, నరసింహప్ప, నాగరాజు, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.





# ఉత్తరాంధ్రకు అధిక గౌరవం..

చంద్రబాబు నేతృత్వంలో పునర్జన్మ: ఎమ్మెల్యే శిరీష

**రాజమహేంద్రవరం/రంపచోడవరం జూలై 26సూర్య న్యూస్:** ఉత్తరాంధ్రకు రాజకీయ,పారిశ్రామిక గౌరవం కల్పించడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం ప్రత్యేకమైందని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియల శిరీష విజయభాస్కర్ వ్యాఖ్యానించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉత్తరాంధ్రకు ప్రాధాన్యత పెరిగిందని ఆమె స్పష్టం చేశారు.వెనకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్రకు కేంద్రంలో గౌరవం, రాష్ట్రంలో ప్రాధాన్యం రావడం చంద్రబాబు వల్లే సాధ్యమైంది అని పేర్కొన్న ఆమె, అశోక్ గజపతిరాజు కి గోవా గవర్నర్ పదవి, కింజరపు రామ్మోహన్ నాయుడుకి కేంద్ర విమానయాన శాఖ బాధ్యతలు, కంప్యూటర్ ఆపరేటర్ స్థాయి నుంచి వచ్చిన అప్పలనాయుడిని ఎంపీగా ఎంపిక చేయడం వంటి పరిణామాలు ఈ విషయానికి నిదర్శనమని తెలిపారు.అశోక్ గజపతిరాజు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తక్కువ మాటలు వినిపించి, అవమానాలు ఎదుర్కోనాల్సి వచ్చింది. కానీ ఇప్పుడు ఆయనకే గవర్నర్ పదవి రావడం ఉత్తరాంధ్ర గౌరవాన్ని మళ్ళీ నిలిపింది అని పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర అభివృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో టిసిఎస్, గూగుల్, కాగ్నిజంట్ వంటి ప్రపంచ ఐటీ దిగ్గజాలు విశాఖ నగరంలో స్థిరపడుతున్నాయన్న ఆమె, విశాఖ ఐటీసేజ్, భోగాపురం ఎయిర్‌పోర్ట్, స్టీల్ ప్లాంట్ పునరుజ్జీవనం, విశాఖ రైల్వే జోన్ వంటి కీలక ప్రాజెక్టులు అల్ ఒక్క ఏడాదిలోనే ముందడుగు వేసాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులకు నిధులు మంజూరవడం, పరిశ్రమలకు ఉత్సాహం ఇవ్వడం ఇవి సీఎం చంద్రబాబు ఉత్తరాంధ్రపై చూపుతున్న దృష్టిని చాటుతున్నాయని శిరీష అన్నారు. గత వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రని పూర్తిగా పట్టించుకోలేదని, పరిశ్రమలు తరలిపోయాయని విమర్శించారు.



# 28న గోకవరంలో బంగారు వరలక్ష్మి కానుక -3 లక్కీ డ్రా కార్యక్రమం

**తూర్పుగోదావరి/ గోకవరం జులై 26 సూర్య న్యూస్:** బంగారు వరలక్ష్మి కానుక -3 లక్కీ డ్రా కార్యక్రమం ఈనెల 28వ తేదీన గోకవరంలో ప్రారంభిస్తున్నట్లు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో శశనివారం నిర్వహించిన, మీడియా సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా భక్తుల్లో హైందవ చైతన్యం తీసుకురావాలని సంకల్పంతో గత రెండు సంవత్సరాల నుంచి బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, తెలిపారు. ఈ ఏడాది కూడా బంగారు వరలక్ష్మి కనుక -3 శ్రీకారం చుట్టామన్నారు. ఈ నెల 28వ తేదీన సోమవారం గోకవరం సూర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం10 గంటల నుంచి సాయంత్రం 5:00 వరకు లక్కీ డ్రా కార్యక్రమం నిర్వహించి, గెలుపొందిన మహిళా మూర్తులకు వరలక్ష్మి రూపులను ఉచితంగా అందజేస్తామన్నారు. 2023 సంవత్సరంలో శ్రావణమాసంలో వరలక్ష్మి వ్రతం చేసుకొనే మహిళలు కోసం ఈ బంగారు వరలక్ష్మి కానుకను ప్రజల ముందుకు తీసుకువచ్చానని వెల్లడించారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతం కావడంతో ఈ ఏడాది కూడా ప్రారంభిస్తున్నామన్నారు.. ఇటువంటి కార్యక్రమాన్ని ఇప్పటికి వరకు ఎవరు కూడా నిర్వహించలేదన్నారు. ఈ బంగారు వరలక్ష్మి లక్కీ డ్రాలో కుల మతాలకు అతీతంగా ముస్లిం, క్రిస్టియన్లకు బంగారు రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రాలో గెలవక పోయిన కూడ కొంతమంది ముస్లిం మహిళలకు బంగారు వరలక్ష్మి రూపులు ఇవ్వడం జరిగిందన్నారు. అందరు కూడా లక్ష్మీదేవిని ఎంతో గౌరవిస్తారని అన్నారు. ఈ నెల 28 తేదీన గోకవరం, 29న గోకవరం చుట్టు పక్కల గ్రామాలు, 30న కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, ఆగస్టు 2వ తేదీన కోరుకొండ, 3న అల్లూరి జిల్లా ఇందుకూరుపేట, 4న ఉదయం రంపచోడవరం, మధ్యాహ్నం అడ్డతీగల, 5న సీతానగరం, 6న రాజానగరం గ్రామాలలో ఈ బంగారు వరలక్ష్మి కానుక లక్కీ డ్రా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా జనరల్ సెక్రెటరీ స్వప్న కుమారి, సెక్రెటరీ భారతి, వై.రామవరం, రాజోమంగి, అడ్డతీగల, గంగవరం బీజేపీ మండల అధ్యక్షులు కడబాల ఆది విష్ణు, సూరిబాబు, కోసం రాజబాబు, పుట్టపల్లి చిన్న లీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

